# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
శుక్రవారం 01, డిసెంబర్, 2023, పేజీలు : 16










2వ పేజీలో...

ఖమ్మంజిల్లాలోని పది నియోజకవర్గాల వ్యాప్తంగా గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాతంగా ముగిశాయి. చిన్నపాటి చెదురు, ముదురు ఘటనలు మినహా, పోలింగ్ ప్రశాతంగా ముగియడంతో జిల్లా అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఉదయం 7. గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5. గంటలకు ఎన్నికలు ముగియగా, కొన్ని పోలీంగ్ కేంద్రాలలో పోలింగ్ ముగిసే సమయానికి ఓటర్లు పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరి ఉండటంతో రాత్రి సమయం వరకు పోలింగ్ కొనసాగుతూనే ఉంది. ఖమ్మం జిల్లాలో 73.77 శాతం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 66.40 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

# పోలింగ్.. ప్రశాంతం

కొత్తగూడెం/ఖమ్మం- ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలు జిల్లా వ్యాప్తంగా గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. ముందు మందకొడిగా సాగిన ఓటింగ్ ప్రక్రియ తర్వాత జోరందుకుంది. ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వందశాతం ఓటింగ్ జరిగేలా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నప్పటికీ ప్రయత్నాలు ఫలించలేదు. ఓటింగ్‌పై అవగాహన కల్పించేందుకు కళాజాత బృందాలు, అధికారులు అవగాహన సదస్సులు, పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినా కానీ ఓటర్లు చాలా మంది ఓటు హక్కును వేసేందుకు ముందుకు రాలేదు. భద్రాద్రి జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉండటంతో, మావోయిస్టు ప్రభావితం ప్రాంతం కావడంతో సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్‌కు సమయం కేటాయించడంతో చాలా వరకు ప్రజలు ఈ విషయం తెలియక తమ ఓటుహక్కును వినియోగించుకోలేకపోయి ఉంటారని పలువురు చెప్పుకుంటున్నారు.

- గెలుపు, ఓటమిలపై భారీగా బెట్టింగ్‌లు
- ఉత్కంఠ రేపుతున్న ఫలితాలు
- ఖమ్మం జిల్లాలో 73.77 శాతం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 66.40 పోలింగ్ నమోదు
- భారీగా మోహరించిన పోలీసు బలగాలు
- ఎన్నికల సరళిని సమీక్షించిన ఉమ్మడి జిల్లాల కలెక్టర్‌లు
- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు



16 లో..

## నియోజకవర్గ రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

## భద్రత నడుమ పోలింగ్



16 లో..

- ఊపిరిపీల్చుకున్న పల్లెజనం
- పోలింగ్ సమయంలో మందుపాతర కలకలం
- నిర్వీర్యం చేసిన పోలీసులు
- మండలంలో 83 శాతం పోలింగ్ నమోదు

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**గెలుపు, ఓటమిలపై భారీగా బెట్టింగ్‌లు**

**ఉత్కంఠ రేపుతున్న ఫలితాలు**

**జిల్లాలో 73.77 శాతం పోలింగ్ నమోదు**

**భారీగా మోహరించిన పోలీసు బలగాలు**

**ఎన్నికల సరళిని సమీక్షించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్**

**ఖమ్మం, నవంబర్ 30, ప్రభాతవార్త:**

ఖమ్మంజిల్లాలోని ఐదు నియోజకవర్గాల వ్యాప్తంగా గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చిన్నపాటి చెదురు, ముదురు ఘటనలు మినహా, పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో జిల్లా అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఉదయం 7. గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5. గంటలకు ఎన్నికలు ముగియగా, కొన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ముగిసే సమయానికి ఓటర్లు పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరి ఉండటంతో రాత్రి సమయం వరకు పోలింగ్ కొనసాగుతూనే ఉంది. సాయంత్రం 5. గంటలకు 73.77 శాతం పోలింగ్ నమోదు కాగా, ఎన్నికల సరళి మరింత పెరిగే అవకాశం ఉంది. 1456 పోలింగ్ స్టేషన్‌లలో అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 12 లక్షల 16 వేల 796 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు జాబితాను అధికారులు రూపొందించారు. ఉదయం 9.గంటలకు 5 నియోజకవర్గాల వ్యాప్తంగా 10.68 శాతం పోలింగ్ నమోదు కాగా, ఉదయం 11 గంటలకు 26.03 శాతం, అదే విధంగా మధ్యాహ్నం 1.గంటకు 42.93 శాతానికి పెరిగింది. మధ్యాహ్నం 3. గంటలకు 63.62 శాతానికి నమోదు కాగా, నిర్దేశిత సమయం సాయంత్రం 5. గంటలకు 73. 77 శాతం ఓటింగ్ నమోదైంది. రాత్రి 8. గంటల వరకు కూడా కొన్ని పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరి ఉన్నారు. ప్రధానంగా ఈ ఎన్నికల ఫలితాలపై జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా బెట్టింగ్ రాయుళ్లు బెట్టింగ్‌లు కాస్తున్నారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ తరపున మంత్రి అజయ్‌పై పోటీ చేస్తుండగా, ఈ స్థానం ఎవరు కైవశం చేసుకుంటారనే ఉత్కంఠ ప్రజల్లో నెలకొంది. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోర ఓ అభ్యర్థి ఓటుకు రూ. 2 వేలు చొప్పున పంపిణీ చేయగా, తన సమీప ప్రత్యర్థి ఓటుకు రూ. 3 వేలు చొప్పున పంపిణీ చేశారు. ఇదా కూడా గెలుపు పై ధీమా కోల్పోయి రఘునాథపాలెం మండల వ్యాప్తంగా ప్రతి ఓటరకు రూ. 5వేల చొప్పున పంపిణీ చేయడం విశేషం. డబ్బు పంపిణీ అంశం ఏ మేరకు ఫలిస్తుందో ఏమో కానీ ఇరువురు అభ్యర్థుల్లో మాత్రం నువ్వా, నేనా అనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా పాలేరులో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పోటీ చేస్తుండగా, సిట్టింగ్ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డిపై ఏ మేరకు మెజార్టీ సాధిస్తారో అన్న అంశంపై జోరుగా బెట్టింగ్ రాయులు పందాలు కాస్తున్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మధిరలో మరో సారి విజయకేతనం ఎగరేవేసేందుకు ఎన్నికల బరిలో దిగగా, తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి డబ్బు పంపిణీ అంశంలో వెనుకబడి ఉన్నట్లు తను నమ్ముకున్న పార్టీ వారే నట్టేట ముంచి డబ్బులు అందజేయలేదని, ఎన్నికలకు ఒక్క రోజు ముందే కన్నీటి పర్యంతమైయ్యారు. దీంతో దాదాపు కాంగ్రెస్ అభ్యర్థి విజయం నల్లేరుపై నడకగానే ఉన్నట్లు తెలుస్తుంది. మిగిలిన నియోజకవర్గాలలో పోటీ నువ్వా, నేనా అన్నట్లుగా కొనసాగింది. మొత్తం మీద ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10 నియోజకవర్గాలు ఉండగా, ఎక్కువ మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ ఖాతాలోకే చేరే అవకాశం ఉన్నట్లు ఎగ్జిట్ పోల్స్ సర్వేలు వెల్లడిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్‌ను అమలులో ఉంచారు. ఎన్నికలు ప్రారంభమైనప్పటి నుండి జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్‌లు నూతన కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నుండి ఎన్నికల సరళిని సమీక్షించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా భారీ పోలీస్ భద్రతను ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని చోట్ల పోలింగ్ బూత్ నెంబర్లు తెలియక ఓటర్లు ఆందోళనకు గురయ్యారు. కొన్ని పార్టీలకు కార్యకర్తలు ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు పోలింగ్‌బూత్ వద్ద హడావిడి చేశారు. కొందరు నాయకులు పోలింగ్‌బూత్ వద్దనే ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ తమ అభ్యర్థికి చెందిన గుర్తులను చూయించారు.కొన్ని చోట్ల ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు చిన్నపాటి గొడవలకు దిగారు. మొత్తం మీద జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈవీఎంలను భారీ బందోబస్త్ నడుమ సిబ్బంది స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. డిసెంబర్ 3వ తేదీన ఫలితాలు వెల్లడికానున్నాయి.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**పెన్‌పహాడ్, నవంబర్ 30, ప్రభాతవార్త:**

తెలంగాణ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో బాగంగా మండలంలో గురువారం నిర్వహించిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది మండలంలో 29 గ్రామపంచాయితీలకు గాను మొత్తం 33, 297 మంది ఓటర్లకు పురుషులు 16,400 మంది, మహిళలు 16,895 మంది ఇతరులు ఇరువురు ఓటర్లు ఉండగా ఏర్పాటు చేసిన 40 పోలింగ్ బూతుల్లో 40 ఈవిఎంలల్లో 14081 పురుషులు, 14708 మహిళలు మొత్తం 28789 మంది ఓటు హక్కును వినియోగించుకోగా మండలంలో 86.46 శాతం పోలింగ్ నమోదైనట్లు మండల తాసిల్దార్ మందడి మహేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పోలింగ్ అధికారులు గ్రామపం చాయితీ కార్యదర్శులు బిఎల్వోలు ప్రాల్గొన్నారు.

## ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికలు

**మోతె, నవంబర్ 30, ప్రభాతవార్త:**

సార్వత్రిక ఎన్నికలు గురువారం మండలంలో ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం నుంచే ఓటేసేందుకు ఓటర్లు బారులు తీరారు. యువతి, యువకులు ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాలను అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించి ఓటింగ్ సరళి తెలుసుకున్నారు. వృద్ధులను, వికలాంగులను ఓటేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వాహనాలలో తరలించారు. ఓటేసేందుకు ఇతర ప్రాంతాల నుంచి ఓటర్లు గ్రామాలకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.

## తాను హ్యాట్రిక్ సాధించడం ఖాయం

**తిరుమలగిరి 30 ప్రభాతవార్త**

తాను ఈ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి హ్యాట్రిక్ సాధించి అసెంబ్లీలో అడుగుపెడతాననే నమ్మకం ధీమా తనకుందని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఫాతిమా స్కూల్లో ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉన్న ప్రధాన ఆయుధం ఓటు హక్కు అని అది వజ్రాయుధం లాంటిదని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్‌తో పాటు మెజార్టీ అభ్యర్థులంతా విజయం సాధించడం ఖాయమని పేర్కోన్నారు. మూడోసారి ముఖ్యమంత్రితో పాటు తాను కూడా శాసనసభలో అడుగు పెట్టనున్నట్లు తెలిపారు. తాను చేసిన నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఈ ప్రాంత ప్రజలు తనకే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు.

# జిల్లాలో పోలింగ్ ప్రశాంతం

**- జిల్లా వ్యాప్తంగా 66.40 శాతం పోలింగ్**

**- ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్**

**- అశ్వారావుపేటలో అత్యధికంగా 71.84 శాతం పోలింగ్**

**- కొత్తగూడెం నియోజకవర్గంలో అత్యల్పంగా 64.73 శాతం పోలింగ్**

**- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**- స్ట్రాంగ్‌రూమ్‌కు చేరిన ఈవీఎంలు**

**- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్న జిల్లా ఎస్పీ**

**కొత్తగూడెం, నవంబర్ 30 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలు జిల్లా వ్యాప్తంగా గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. ముందు మందకొడిగా సాగిన ఓటింగ్ ప్రక్రియ తర్వాత జోరందుకుంది. ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వందశాతం ఓటింగ్ జరిగేలా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నప్పటికీ జిల్లాలో కేవలం 66.40 శాతం ఓటింగ్ నమోదు అయింది. ఓటింగ్‌పై అవగాహన కల్పించేందుకు కళాజాత బృందాలు, అధికారులు అవగాహన సదస్సులు, పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినా కానీ ఓటర్లు చాలా మంది ఓటు హక్కును వేసేందుకు ముందుకు రాలేదు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉండటంతో, మావోయిస్టు ప్రభావిత ప్రాంత కావడంతో సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్‌కు సమయం కేటాయించడంతో చాలా వరకు ప్రజలు ఈ విషయం తెలియక తమ ఓటుహక్కును వినియోగించుకోలేకపోయి ఉంటారని పలువురు చెప్పుకుంటున్నారు. అయితే కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంతో కొద్దిసేపు ఓటింగ్‌కు అంతరాయం కలిగింది. వెంటనే టెక్నీషియన్లు రంగంలోకి దిగి వాటిని సరిచేశారు. మరికొన్ని ప్రాంతాల్లో ఓటర్లు తమ డిమాండ్లు పరిష్కరించలేదంటూ ఓటింగ్‌ను బహిష్కరించడంతో అధికారులు వెళ్లి వారిని సముదాయించి బుజ్జగించి వారి డిమాండ్లను నేరవేరుస్తామని హామీలు ఇవ్వడంతో ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగింది. ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అధికారులు, ఆయా పంచాయతీల అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో దివ్యాంగ, వృద్ధులైన ఓటర్లు ఇబ్బందులు పడకుండా ఉండేలా వీల్‌చైర్లు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా చూసుకుంటే అశ్వారావుపేట నియోజకవర్గంలో అత్యధికంగా 71.84 శాతం పోలింగ్ నమోదు కాగా కొత్తగూడెం నియోజకవర్గంలో అత్యల్పంగా 64.73 శాతం పోలింగ్ నమోదైంది.

**- జిల్లా వ్యాప్తంగా 66.40 శాతం పోలింగ్**

ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ సమయం ముగిసే సాయంత్రం 4 గంటల వరకు ఉండగా, ఆ సమయం వరకు పోలింగ్ కేంద్రంలో ఉన్న వారిని ఓటింగ్ వేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 66.40 శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. నియోజకవర్గాల వారీగా పోలైన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి...

| నియోజకవర్గం | పోలైన ఓట్ల శాతం |
|---|---|
| 110 పినపాక | 65.02 |
| 111 ఇల్లెందు | 65.19 |
| 117 కొత్తగూడెం | 64.73 |
| 118 అశ్వారావుపేట | 71.84 |
| 119 భద్రాచలం | 67.03 |
| మొత్తం శాతం | 66.40 |

**- స్ట్రాంగ్‌రూమ్‌కు చేరిన ఈవీఎంలు.....**

పోలింగ్ ప్రక్రియ మ ముగిసిన తర్వాత ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు, సిబ్బంది ఈవీఎంలు, వీవీప్యాట్‌లతో పాటు పోలింగ్ సామాగ్రిని సురక్షితంగా అందించారు. రిసెప్షన్ కేంద్రాలకు చేరుకున్న ఈవీఎంలను అన్నింటిని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. గురువారం రాత్రి అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీకి చేరిన ఈవీఎంలను అధికారులు లెక్కచూసుకొని అన్ని వచ్చాయా లేదా అని పరిశీలించుకున్నారు. సీసీటీవీలు ఏర్పాటు ద్వారా భద్రత మధ్య వాటిని భద్రపర్చారు. అపరిచిత వ్యక్తులను పరిసరాల్లో అనుమతించకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 3వ తేదీ ఆదివారం నాడు ఓట్ల లెక్కింపు జరగనుంది.

**- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్న జిల్లా ఎస్పీ**

పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ వినీత్ నేతృత్వంలో పోలీస్ అధికారులు, సిబ్బంది అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు నిర్వహించారు. గత ఎన్నికల్లో అల్లర్లు సృష్టించిన వారు, గొడవలకు కారణమైన వారిని పిలిపించి ముందుగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను పటిష్టంగా అమలు చేశారు. ఎవరైనా గొడవలు సృష్టిస్తే అలాంటి వారిని వెంటనే పోలీసులు సముదాయించి పోలింగ్ ప్రక్రియకు ఆటంకం కలగకుండా చూశారు. అతి సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల వద్ద మరింత బందోబస్తును పటిష్టం చేశారు. ఎక్కడా ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ప్రతీ గంటకు ఒకసారి పోలింగ్ ప్రక్రియ ఎలా జరుగుతుందో ఎస్పీ ఆరా తీశారు. ఏది ఏమైనా జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది.

**- వందశాతం పోలింగ్ ఎందుకు జరగలేదు...?**

ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం... ఓటుకు ఉన్న విలువ అంతా ఇంతా కాదు... కేవలం ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వాలే తారుమారు అయ్యే పరిస్థితులు. అయితే అలాంటి ఓటు వజ్రాయుధం ప్రజల చేతుల్లో ఉండటంతో ఆయా పార్టీల నాయకులు, ప్రస్తుతం అధికారంలో ఉన్న నాయకులంతా వారిని ప్రసన్నం చేసుకునేందుకు ప్రచారాలు ముమ్మరం చేశారు. అయినా ఓటర్లు ఎందుకో తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు సంకుచించినట్లు అవగతమవుతోంది. జిల్లా వ్యాప్తంగా పరిశీలన చేస్తే కొత్తగూడెంలో అత్యల్పంగా కేవలం 64 శాతం మాత్రం పోలింగ్ నమోదైంది. అంటే 36 శాతం మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోలేదు. అంటే గతంలో ఉన్న నాయకులు, పాలన నచ్చలేదా... లేదా ఈసారి ఎన్నికల్లో తాము అనుకున్న వారు పోటీ చేయలేదా... లేదా ఈసారి బరిలో ఉన్న వారు ఎవరూ అర్హులు కారని భావించి ఓటుహక్కును వినియోగించుకోలేదా.? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

తాము అధికారంలోకి వస్తే గ్యారెంటీ పథకాలని కొందరు, తమను మళ్లీ గెలిపిస్తే అన్నింటి ధరలు తగ్గించి ప్రతీ ఒక్కరికీ లబ్ది చేకూరుతుందని మరొకరు... నేను స్థానికుడిని నాకు అవకాశం ఇవ్వండి అంటూ కొందరు... ఈసారి కొత్తవారికి అవకాశం కల్పించండి అంటూ ఇంకొందరు... నా హయాంలోనే అభివృద్ధి జరిగిందని పాతవారు... ఇలా ఎవరికి వారు ప్రచారం చేసుకున్నా కానీ కొత్తగూడెం ఓటర్లు ఎందుకో ఓటింగ్‌లో పాల్గొనలేదు. తాము ఓటు వేసి ఓ అనర్హుడిని ఎందుకు అందలం ఎక్కించాలని అనుకున్నారో ఏమో కానీ చాలా వరకు పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగినా కానీ అధికారులు ఆశించిన స్థాయిలో పోలింగ్ నమోదు కాకపోవడంతో అధికారులు కొంత నిరాశ చెందుతున్నారు.

# కామేపల్లిలో పోలింగ్ ప్రశాంతం

**- ఉదయం నుండే బారులు తీరిన ఓటర్లు - మొరాయించిన ఇవిఎంలతో అవస్థలు పడిన ఓటర్లు**

**- పండితాపురంలో భారీ పోలీస్ బందోబస్తు నడుమ పోలింగ్- సందర్శించిన ఎమ్మెల్యే హరిప్రియ**

కామేపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త: కామేపల్లి మండలంలో అసెంబ్లీ సాధారణ ఎన్నికల పోలింగ్ గురువారం భారీ పోలీస్ బందోబస్తు నడుమ ప్రశాంతంగా సాగింది. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల్లో ఏరా ్పటు చేసిన 36 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు ఉదయం 7 గంటల నుండే క్యూ కట్టారు. నూతన ఓటర్లు ఓటు



హక్కు వినియోగించుకునే విషయంలో ఆసక్తిని కనబరిచారు. పురుష ఓటర్ల కన్నా మహిళా ఓటర్లే ఎక్కువ సంఖ్యలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. చంటిబిడ్డలతో తల్లులు పోలింగ్ కేంద్రానికి విచ్చేసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. దివా ్యంగుల ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు ఎంపిక చేసిన ప్రత్యేక



సిబ్బందితో ట్రైసైకిళ్ల ద్వారా వారి ఇంటి నుండి తరలించారు. ర్యాంపుల ఏర్పాటు, ట్రైసైకిళ్ల ద్వారా తరలింపుతో దివ్యాంగులు సులువుగా ఓటు



హక్కును వినియోగించుకున్నారు. వయో వృద్ధులు కూడా ఓటు హక్కును వినియోగించుకునే విషయంలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. నెమలిపురి, కొమ్మినేపల్లి, కామేపల్లి, ఎ—తానిగూడెం తదితర పోలింగ్ కేంద్రాలలో ఈవిఎంలు పనిచేయకపోవటంతో ఓటర్లు అవస_లకు లోనయ్యారు. ఓటింగ్ ప్రక్రియ కూడా గంట పాటు నిలిచిపోయింది. పోలింగ్ కేంద్రాల



వద్ద 144 సెక్షన్ విధించి సింగరేణి రూరల్ సిఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్సై పి. ప్రవీణ్ కుమార్ సారథ్యంలో భారీగా పోలీస్ బందోబస్తు నిర్వహించడంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దీంతో ఇటు రాజకీయపక్షాలు, వారి మద్దతుదారులు, అటు పోలీసులు, అధికారులు, ఉద్యోగులు, ఓటర్లు ఊపిరి పీల్చుకున్నారు. గతంలో కంటే ఈ సారి ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగింది. మొత్తం మీద ఆది అంతం అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ తుపాకీ నీడన సాగింది. అతి సమస్యాత్మక గ్రామం పండితాపురంలో భారీ పోలీస్ బందోబస్తు నడుమ పోలింగ్ నిర్వహించారు. కొమ్మినేపల్లి, ముచ్చర్ల, సాతాని





గూడెం పోలింగ్ కేంద్రాలను ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సందర్శించారు. పోలింగ్ ప్రక్రియను ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, సెక్టోరియల్ ఆఫీసర్లు భూక్యా తారాదేవి, భూక్యా శంకర్, వరప్రసాదరావులు పర్యవేక్షించారు. రాత్రి 9గంటల వరకు నెమలిపురిలో పోలింగ్ సాగింది. మొత్తం మీద మండల వ్యాప్తంగా సుమారు 86శాతం పోలింగ్ నమోదు అయింది. పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సిబ్బంది ఓటర్లకు త్రాగునీటి సదపాయం కల్పించారు. పోలింగ్ సిబ్బందికి భోజన సదుపాయం కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద డాక్టర్లు నెల్లూరి చందన, జి. శిరీష సారథ్యంలో వైద్యసిబ్బంది వైద్యశిబిరాలను నిర్వహించి అవసరమైనఓటర్లకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు.

## నేరాలు-దారుణాలు

### మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు



అన్నపురెడ్డిపల్లి, నవంబరు 30, ప్రభాతవార్త మండలంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గత ఎన్నికలకంటే ఈసారి ఓటర్లు ఎక్కువ సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న 20 పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రారంభంలోపోలింగ్ కేంద్రాలు బారులు తీరిన ఓటర్లతో కళకళలాడగా 11 గంటల నుండి 2 గంటల వరకు మందకొడిగా నడిచింది. కొన్ని పోలింగ్ కేంద్రాలలో 2 గంటల తరువాత అనూహ్యంగా ఓటర్లు పెరగగా నిబంధనల మేరకు 4 గంటలకు గేట్లు మూసినా పోలింగ్ 5 గంటల వరకు కొనసాగింది.

### ఆ మాజీ అమాత్యునికి అవమానం

**-ఓ పబ్లిక్ సెక్టార్ ఉద్యోగి బదిలీలో రచ్చ -తక్షణం ఆపాలని కోరినా పట్టించుకోని యంత్రాంగం-కాంగ్రెస్ వస్తే పరిస్థితులు తారుమారు -దీనికోసం అప్పుడే మంతనాలు**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఆ పబ్లిక్‌సెక్టార్ లో ఓ ఉద్యోగి బదిలీ వ్యవహారం చుట్టూ రాజకీయాలు అల్లుకుంటున్నాయి. ఏకారణం చేతనో హటాత్తుగా ట్రాన్స్‌ఫర్ చేశారు. అందుకు మేనేజ్‌మెంట్ కి వారి కారణాలు వారికుంటాయి. పాలనాపరమైన సౌలభ్యం కోసం ఇలాంటి వెలసుబాట్లు తప్పవు. అవి తప్పని కూడా అనలేము. ఐతే ఇక్కడ ఒక పర్యవసానం చోటుచేసుకుంది. బదిలీ ఎందుకు జరిగినా., అది జరగ్గానే ఓ మాజీ అమాత్యులు ఈవిషయంలో జోక్యం చేసుకున్నట్లు తెలిసింది. కేవలం ఉద్దేశ్యపూర్వకంగా ఇది చేశారని, పునరాలోచించుకుని తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన యాజమాన్యపు అగ్రజులను కోరారట. కానీ ఈమాటకు కనీస విలువ ఇవ్వకుండా మీకు చేతనైంది చేసుకోండి అన్నవందంగా చాలా అవమానకర పరిస్థితుల్లో ట్రీట్ చేసినట్లు ఆయన ప్రధాన అనుచరులు నొచ్చుకుంటున్నారు. పరిస్థితులు మారబోతున్నాయని, ఇందుకు కారణమైన అధికారులు ఒక్కసారి ఆలోచించుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ బదిలీని ఆపాలని ఆ మాజీ అమాత్యుని అంతరంగికులు కోరుతున్నారు.

# ఇల్లెందులో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**-మధ్యాహ్నం వరకు మందకొడిగా సాగిన పోలింగ్**

**-2గంటల తర్వాత భారీగా తరలివచ్చిన ఓటర్లు**

**-సాయంత్రం 5గం వరకు 78.34శాతం పోలింగ్**

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికలు ప్రశంతంగా





ముగిసాయి. నియోజకవర్గంలోని ఇల్లెందు, ఇల్లెందు పట్టణం, గార్ల, బయ్యారం, టేకులపల్లి, కామేపల్లిలో మొత్తం 241 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ 1గంట వరకు



మందకొడిగా సాగిందనే చెప్పొచ్చు. 2గంటల తర్వాత ఒక్కసారిగా ఓటర్లు ఓటు వేసేందుకు తరలిరావడంతో పోలింగ్ కేంద్రాలన్నీ కిటకిటలాడాయి. సాయంత్రం 4గంటలకే పోలింగ్ సమయం ముగియడంతో అధికారులు పోలింగ్ కేంద్రాల గేట్లకు తాళాలు వేశారు. దీంతో కొంత మంది ఓటువేయకుండానే వెనుదిరగాల్సి న పరిస్థితి నెలకొంది. 4గంటలలోపు పోలింగ్ కేంద్రాల్లో భారీగా ఓటర్లు ఉండటంతో కొన్ని కేంద్రాల్లో 6గంటల వరకు పోలింగ్ కొనసాగగా పట్టణంలోని 114 పోలింగ్ కేంద్రంలో రాత్రి



8.30వరకు పోలింగ్ జరిగే అవకాశం ఉందని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. దీంతో సాయంత్రం 5గంటల వరకు 65.2శాతం పోలింగ్ జరిగిందని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. ఉదయం 7గంటలకు



ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ 9గంటల వరకు 9.52శాతం, 11గంటలకు 20.82శాతం, 1గంట వరకు 39శాతం, 3గంటలకు 56.91, 5గంటలకు 65.2శాతం పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు. ఇల్లెందు నియోజకవర్గానికి సంబంధించి భారాస అభ్యర్థి బాణోత్ హరిప్రియ, కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం అన్ని పోలింగ్ భూతులకు తిరుగుతూ ఓటింగ్ సరళిని పర్యవేక్షించారు. ఎన్నికలకు సంబంధించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ రమణమూర్తి, సీఐ కరుణాకర్‌లు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు.







# దుమ్ముగూడెం మండలంలో ప్రశాంతంగా పోలింగ్

## -దుమ్ముగూడెం మండలంలో 86.3 శాతం పోలింగ్ నమోదు
## -సమస్యాత్మక ప్రాంతాలు, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో గట్టి బందోబస్తు
## -పోలింగ్ సర్వేను పరిశీలించిన కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య
## -స్వగ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న సీపీయం పార్టీ అభ్యర్థి కారం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో గురువారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని 40 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా





జరిగేందుకు అధికారులు, పోలీసులు అన్ని చర్యలు చేపట్టడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును అధికారులు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఎవరూ గుమి కూడకుండా చర్యలు చేపట్టారు. దీంతో మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. అత్యవసర వైద్య సేవల నిమిత్తం అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాత్కాలిక వైద్యశిభిరాలు నిర్వహించారు. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలైంది. లచ్చిగూడెం పోలింగ్ స్టేషన్‌లో ఈవీఎం మోరయించడంతో వెంటనే అధికారులు స్పందించి నిమిషాల వ్యవధిలోనే మరొక ఈవీఎంను అమర్చి పోలింగ్‌ను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పొదెం వీరయ్య దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం పోలింగ్ బూత్ వద్ద పోలింగ్ సరళిని పరిశీలించారు. ఇదిలా ఉండగా భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ సీపీయం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుమ్ముగూడెం మండల వాసి కారం పుల్లయ్య తన స్వగ్రామం మారాయిగూడెం పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. భద్రాచలం నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన దుమ్ముగూడెం మండల వాసి ఉబ్బా సీతారాములు తన స్వగ్రామం ములకపాడు పోలింగ్ స్టేషన్‌లో తన ఓటు హక్కును



వినియోగించుకున్నాడు. మండలంలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న పైడిగూడెం, కొత్తపల్లి పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సమయం ముగిసిన నాలుగు గంటల తరువాత పోలింగ్ కేంద్రంలోని భారీగా ఓటర్లు ఉండడంతో పోలింగ్ ఆలస్యం అయ్యింది. కొత్తపల్లి పోలింగ్ స్టేషన్‌లో సాయంత్రం 6.30 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ ముగిసిన తరువాత భారీ భద్రత నడుమ ఈవీఎంలను అధికారులు స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. దుమ్ముగూడెం మండలంలో 86.3 శాతం పోలింగ్ నమోదైనట్లు అదికారులు వెల్లడించారు. ఏజెన్సీలోని పలు ఆదివాసీ గ్రామాల్లో ఆదివాసీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తగా ఓటరు నమోదు చేసుకున్న యువతీ, యువకులు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. చాలా మంది ఏజెన్సీ



గ్రామాల్లోని ఓటర్లు తమ పొలం పనులు ముగించుకుని మధ్యాహ్నం 2 గంటల తరువాత పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. దీంతో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లతో బారులు తీరారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు నడుమ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.



# ప్రశాంత వాతావరణంలో ముగిసిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు





బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బూర్గంపహాడ్ మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో గురువారం ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేసేందుకు సమయం ఉండడంతో నాలుగు గంటల తరువాత పలు పోలింగ్ కేంద్రాల్లో మహిళలతో సహా భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాల్లో వేచి ఉన్నారు. మండలంలో టేకుల చెరువు గ్రామంలో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ప్రొసీడింగ్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాల్లో పీఓపీఓతోపాటు ముగ్గురు ఓపిఓలు సిబ్బంది పాల్గొన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు వీల్ చైర్లు సహాయంతో తరలించారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉండటంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు బలగాలను ఏర్పాటు చేయడంతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఉదయం నుంచి అక్కడక్కడ చిన్న చిన్న సంఘటనలు జరిగినప్పటికీ మండల వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్‌లో ఓటర్లు పాల్గొన్నారు. 250 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి మండలంలలో 22 పోలింగ్ బూతులలో ఉదయం నుండి ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ధూళికట్ట గ్రామంలో మహిళా పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడంతో మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామాల్లో ఉదయం మందకూడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం పోలింగ్ శాతం పెరిగింది. సుల్తాన్‌పూర్ గ్రామంలో ఎంపిపి తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,ఎలిగేడు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనరసయ్య,సర్పంచి సింధుజ,వైస్ ఎంపిపి బుర్ర వీరస్వామి గౌడ్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రశాంతంగా ఎన్నికలు ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. డిసెంబర్ 3న జరిగే ఫలితాలపై అన్ని పార్టీల్లో ఉత్కంఠ నెలకొంది ఎవరికి వారే మేమే గెలుస్తామనే భీమతో రాజకీయ పార్టీల నాయకులు చెప్పుకుంటున్నారు. ఆదివారం ఎవరికి విజయం వరిస్తుందో వేచి చూడవలసింది.




## ఓటు హక్కును వినియోగించిన రెండు కిడ్నీల వ్యాధిగ్రస్తుడు
## -ఓటింగ్ కోసం పోలింగ్ కేంద్రాలకు వృద్ధులు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

రెండు కిడ్నీలు పాడై డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్న లక్ష్మీనగరం గ్రామానికి చెందిన యువకుడు ఎం.డీ.అజ్మతుల్లాభేగ్ తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు గుంటూరు పట్టణం నుండి లక్ష్మీనగరం వచ్చి పోలింగ్ స్టేషన్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. అజ్మితుల్లాభేగ్‌కు గత కొన్ని సంవత్సరాల క్రితం కిడ్నితో వ్యాధితో బాధపడుతూ రెండు కిడ్నీలు పాడవ్వడంతో డయాలసిస్ ద్వారా చికిత్సలు చేయించుకుంటున్నాడు. గత కొంత కాలంగా మెరుగైన వైద్య చికిత్స కోసం గుంటూరు వెళ్ళి చికిత్సలు నిర్వహించుకుంటున్నాడు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో తన స్వగ్రామం దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నాడు. భారత రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తకు తెలిపారు. అలాగే దుమ్ముగూడెం మండలం ఏజెన్సీ గ్రామాల్లోని పలువురు వృద్ధులు, దివ్యాంగులు, ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో బంగారు పతకం సాధించిన సిటీస్టైల్‌జీమ్ క్రీడాకారులు





భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

ఈనెల 24 నుంచి 28 వరకు బెంగుళూరులో జరిగిన జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన క్రీడాకారుడు మహమ్మద్ అబ్బాస్‌కు బంగారు పతకం, మరొక క్రీడాకారుడైనటువంటి మహంతి వెంకటకృష్ణాజి 6వ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగిందని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ.. కోచ్ జివి రామిరెడ్డి ఇచ్చినా కఠోర శిక్షణ వల్లనే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, క్రీడా సంఘాల నాయకులు, పలువురు రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు, గ్రీన్ భద్రాద్రి టీం వారు, భద్రాచలం పట్టణ ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, భద్రాచలం గోల్డ్ యూనియన్ ప్రెసిడెంట్ ఇజ్జాడ ప్రభాకర్ తదితరులు క్రీడాకారులను అభినందించారు.

# మధిర సెగ్మెంట్‌లో 88శాతంపోలింగ్

-ప్రశాంతంగా ముగిసిన పోలింగ్-తొలిగంటలో మొరాయింపుతో ఆలస్యం-రాత్రి10 గంటలవరకు కొనసాగిన పోలింగ్





మధిర,నవంబర్30ప్రభాతవార్త

శుక్రవారం రా ష్ట్రవ్యా ప్త శాసనసభ ఎన్నికల్లో బాగంగా మధిర నియోజకవర్గంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. సెగె మ్మెంట్‌లో జిల్లాలోనే అత్యధికంగా 88 శాతం ఓటింగ్ నమోదు జరిగింది. ప్రధానంగా పోలింగ్ కు సంబందించి సిబ్బంది తొలుత నిర్వహించే మాక్‌పోలింగ్ అనంతరం ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ మందకోడిగా సాగింది. మధిర,బోనకల్,చింతకాని మండలాల పరిధిలో మూడు నాలుగు ప్రాంతాలలో మధ్యాహ్నం వరకు ఓటర్లు తక్కువ సంఖ్యలో ఓటువేసేందుకు రావడం, పలు బూత్‌లలో ఎన్నికల సిబ్బంది కొంత అవగాహనా లోపాల కారణంగా ఓటింగ్‌కు వచ్చిన ఓటర్లు ఓటువేసేందుకు నిరీక్షించాల్సి న పరిస్థితి నెలకొంది. ఒకటి రెండు బూత్‌లలో ఇవిఎంల సమస్య నెలకొన్నా వాటిని సరిచేయడంతో పోలింగ్ ప్రక్రియకు అంతరాయం కలగలేదు. ఎన్నికల కమీషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు సాయంత్రం 5గంటలవరకు పూర్తికాగా నియోజకవర్గ పరిధిలో ఆసమయంలోపు క్యూలో ఉన్న ఓటర్లందరికి స్లిప్‌లను అందించి ఓటువేసేందుకు అవకాశం కల్పించడంతో రాత్రి 10గంటల వరకు నియోజకవర్గంలోని మధిర పట్టణంలోని ఎస్సీ కాలనీలో, చింతకాని మండలంలోని పలు గ్రామాలలో సుమారు 10 పోలింగ్‌కేంద్రాలలో పోలింగ్‌కొనసాగింది. 2014లో జరిగిన ఎన్నికలలో 1,94,322 మంది ఓటర్లుగా ఉండగా 91శాతం పోలింగ్ జరిగింది. అలాగే 2018లో జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రకియలో నియోజకర్గంలో 2,03,132 మంది ఓటర్లు గా ఉండగా, పోలైన ఓట్లు 1,85,391, వీరిలో మహిళలలు 93,338మంది, పురుషులు 92052 మంది, ఇతరులు01 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో నియోజకవర్గంలో 2,21.326 మంది ఓటర్లు ఉన్నారు. గత ఎన్నికలతో పోల్చితే 36వేల పైచిలుకు ఓటర్లు అధికంగా ఉండడం గమనార్హం. గత ఎన్నికల్లో పోలైన ఓటింగ్‌శాతానికి అదనంగా 2శాతం ఓట్లు ఈఎన్నికల్లో నమోదైంది. పోలింగ్ జరుగుతున్న సమయంలో పోటీచేసిన అభ్యర్థులు మల్లు భట్టి విక్రమార్క, లింగాలకమల్‌రాజ్, పాలడుగు భాస్కర్‌లు పోలింగ్ స్టేషన్లలో సరళిని పరిశీలించారు. నియోజకవర్గంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయపార్టీలు సంయమనం పాటించగా, పోలీస్‌శాఖ అధికారులు,యంత్రాంగం పటిష్ఠమైన బందోబస్తును నిర్వహించింది. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారయంత్రాంగంతో పాటు పోలీస్ అధికారులు,సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు. సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన 82గ్రామాలలో కూడా ఏవిధమైన సమస్య తలెత్తకపోవడం గమనార్హం. అలాగే పోలింగ్ కేం ద్రాలలో ఏర్పాట్లతో పాటు ప్రథమచికిత్స,హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటుచేయడం, ఎన్నికల సిబ్బందికి భోజన వసతి ఏర్పాట్లను కల్పించడంలో రిటర్నింగ్ అధికారి జి.గణేష్, ఇతర అధికార యంత్రాంగం ప్రణాళికాయుతంగా పనిచేయడంతో పోలింగ్‌ప్రక్రియలో పాలుపంచుకున్న సిబ్బంది ఇబ్బందులు లేకుండా విధులును నిర్వహించామంటూ హర్షంవ్యక్తంచేయడం గమనార్హం. అలాగే పోలీస్‌శాఖ అధికారులు,సిబ్బంది బాధ్యతాయుతమైన విధినిర్వహణతో ఎటువంటి అవాంఛనీయసంఘటనలు జరుగకుండా బందోబస్తును నిర్వహించారు.

# అశ్వారావుపేటలో 72శాతం నమోదు

**-పోలింగ్ ప్రశాంతం-విజయం ఎవరివైపో**

అశ్వారావు పేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట నియోజకవర్గంలో పోలింగ్ ఘట్టం ప్రశాంతంగా ముగిసింది. ఎక్కడా చిన్నపాటి ఘర్షణలు లేకుండా అంతా సజావుగా సాగింది. సాయంత్రం 6గంటల సమయంలో 72శాతం పోలింగ్ నమోదయింది. ఐతే కొన్నిచోట్ల ఇంకా పోలింగ్ కొనసాగుతుండటంతో ఇది మరికాస్త పెరుగుతుంది. 2018 నాటి ఎన్నికలతో పోలిస్తే ఈ శాతం కాస్త తగ్గినట్లే. అక్కడక్కడ కొన్ని పోలింగ్ స్టేషన్లలో ఉదయం పూట ఇవిఎంల్లో సాంకేతిక సమస్యలు వచ్చినాకూడా అధికారులు వాటిని వెంటనే సరిచేశారు. నియోజకవర్గంలో మొత్తం ఐదు మండలాలుండగా మొత్తం 184 పోలింగ్ స్టేషన్లున్నాయి. అన్నపురెడ్డిపల్లి మండలంలో 16155, అశ్వారావుపేటలో 45765, చండ్రుగొండలో 23147, దమ్మపేట లో 43427, ముల్కలపల్లిలో 27067 అన్నీ కలిపి ఇక్కడ 1,55,961 ఓట్లు ఉన్నాయి. ప్రధానంగా కాంగ్రెస్-బిఆర్‌ఎస్‌ల మధ్యనే హోరాహోరీ పోరు నడిచింది. మధ్య-దిగువమధ్య తరగతి శ్రేణుల్లో కాంగ్రెస్ పట్ల సుముఖత వ్యక్తమయినట్లు కనిపించగా, ధనిక లేదా భూస్వాముల్లో మాత్రం బిఆర్‌ఎస్ కి స్పష్టమైన సానుకూలత అనిపించింది. పేదలంతా అధికారపార్టీమీద గుర్రుగా ఉన్నట్లు విస్తృత ప్రచారం జరిగింది. తెలంగాణా ఏర్పడ్డాక రేషన్‌కార్డు-ఇళ్ళు-కొత్త పెన్షన్-పరిమిత దళితబంధు-పరిమిత బిసి తదితర బంధులు-వంటి విషయాల్లో సర్కార్ పట్టించుకోకపోవడం వంటి అంశాలతో ఈ వర్గాలకు కారు దగ్గరకాలేకపోయినట్లు చెబుతున్నారు. దీంతోపాటు కాంగ్రెస్ గాలిదుమారం కూడా అధికారపార్టీకి ప్రతికూలపరిస్థితులు తెస్తుందనే అంచనాలు ప్రతీచోటా విపరీతంగా పెరిగాయి. ఐతే ఎంఎల్‌ఏ మెచ్చా.నాగేశ్వరరావు వివాదరహితుడనే పేరు ఉండటం వల్ల ఈ అననుకూలతలేవీ ఆయన విజయాన్ని అడ్డుకోలేవని బిఆర్‌ఎస్ శ్రేణులు ధీమాగా ఉన్నాయి. ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న పోడుపట్టాల మంజూరు తమకు అనుకూలంగా ఉంటుందని వీరు భావిస్తున్నారు. దీంతోపాటు రైతుబంధు పొందుతున్న శ్రీమంతుల సిగ్మెంట్ పూర్తిగా మద్దతుగా ఉన్నదని ఈ విభాగం భావిస్తున్నది. ఏదిఏమైనా ఓట్ల లెక్కింపు పూర్తయ్యేదాకా ఇవన్నీ కేవలం ఊహాగానాలే. ఖచ్చితంగా ఇలానే జరుగుతుందని అనుకోవడం అసంబద్ధం అవుతుంది.

# సాయి సన్నిధిన ఘనంగా కార్తీక దీపోత్సవం

మేళ్ళచెరువు నవంబర్ 30 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం కార్తీక మాసోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక దీపోత్స వం, దీపారాధనలు, పంచా మృతాభిషేకము లు, హారతులు, కార్తీక దామోదర అర్చనలు, పల్లకీసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానికంగా అన్ని దేవాలయాల్లో కార్తీక మాసోత్స వాలు, దామోదర అ ర్చనలు, ఆకాశదీపోత్స వములు, దీపారాధనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుం జయశర్మ, భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకరశర్మ, ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమా చార్యులు, వెంకటప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు అధికసంఖ్య లో భక్తులు పాల్గొన్నారు




## కన్నులపండువగా రామయ్య కళ్యాణం



భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర



గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## సాయి మందిరంలో అన్నదానం



భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో కార్తీక మాసం గురువారం పురస్కరించుకొని అబ్బినేని రామచంద్రారావు అనసూయలు, పొట్లూరి వెంకటేశ్వర ప్రసాద్‌ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 3000 మందికి అన్నదానం జరిపారు. ఈ సందర్భంగా కోశాధికారి కుంచాల రమేష్, సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## ఓటుహక్కును వినియోగించుకున్న కలెక్టర్



కొత్తగూడెం, నవంబర్ 30 – ప్రభాతవార్త: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ మండలం సిల్క్యాంపస్ నవభారత్ ఎదురుగా ఉన్న ఇందిరా ప్రియదర్శిని పాఠశాల 72వ పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో ఉదయం 11 గంటల వరకు 22.04 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. జిల్లాలో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైందని, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతున్నట్లు చెప్పారు. ఉదయం నుంచే ఓటర్ల చైతన్యం వెల్లివిరుస్తుందని, అధిక సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరి ఉన్నారని చెప్పారు. ప్రతీ ఒక్కరూ ప్రశాంతంగా ఓటు హక్కు వేసుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.

## సతీసమేతంగా ఓటుహక్కును వినియోగించుకున్న జిల్లా ఎస్పీ



కొత్తగూడెం, నవంబర్ 30 – ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సతీసమేతంగా తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. కొత్తగూడెంలోని త్రీ ఇంక్లైన్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎస్పీ వినీత్,ఆయన సతీమణి ప్రీతితో కలిసి ఓటు వేశారు. అనంతరం జిల్లాలోని ఆయా పోలింగ్ కేంద్రాలను సందర్శించి బందోబస్తును పరిశీలించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేలా చర్యలు తీసుకున్నారు.

## ఓటుహక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులు



కొత్తగూడెం, నవంబర్ 30 – ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాత పాల్వంచలోని పోలింగ్ కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు సతీసమేతంగా వెళ్లి ఓటుహక్కును వినియోగించుకున్నారు. స్థానిక విద్యానగర్ పంచాయతీలోని మాస్టర్ ఈకే విద్యాలయం పోలింగ్ కేంద్రంలో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. బీఎస్పీ అభ్యర్థి యెర్రా కామేష్ పోస్టాఫీస్ సెంటర్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పోడు పట్టాలు ఇవ్వలేదని ఎన్నికలను బహిష్కరించిన లక్ష్మీపురం ప్రజలు

– ఆర్డీవో హామీతో ఓట్లు వేసిన వైనం

కొత్తగూడెం, నవంబర్ 30 – ప్రభాతవార్త: కొత్తగూడెం నియోజకవర్గంలోని లక్ష్మీదేవి పల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో పోడు భూము లకు పట్టాలు ఇవ్వలేదని... తాము ఎందుకు ఓట్లు వేయాలంటూ గ్రామస్తులంతా ఒకే మాటపై ఉండి ఎన్నికలను బహిష్కరించారు. గ్రామస్తులంతా ఓట్లు వేయలేదన్న విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు అక్కడికి చేరుకొని వారితో మాట్లాడారు. అయినా వారు ససేమీరా అనడంతో ఎట్టకేలకే ఆర్డీవో వారితో ఫోన్‌లో మాట్లాడారు. డిసెంబర్ 6వ తేదీన మీ సమస్యపై మాట్లాడతానని చెప్పడంతో వారు ఓటింగ్‌కు వచ్చారు. పోలింగ్ బూత్ 92లో మొత్తం 1003 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



చుంచుపల్లి, నవంబర్ 30 – ప్రభాతవార్త: చుంచుపల్లి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కావడంతో ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. కొత్తగా ఓటు వచ్చినవారు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వికలాంగులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని సంబంధికులు వీల్ చైర్లలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి తీసుకొచ్చి ఓటు హక్కును వినియోగించుకునేలా చేశారు. పలుచోట్ల చిన్న చిన్న ఘర్షణలు కావడంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. నాలుగు గంటల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్నవారిని తప్ప టైం దాటిన తర్వాత వచ్చిన వారిని లోపలికి పోలీసు వారు అనుమతించలేదు. పార్టీలకు చెందిన ఏజెంట్ల సమక్షంలోనే ఓటింగ్ మిషన్లను చేసి స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు.

– ఓటుహక్కును వినియోగించుకున్న రంగాకిరణ్...

భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్నారు. చుంచుపల్లి మండలంలో మాస్టర్ ఈకే విద్యాలయంలో 207వ పోలింగ్ బూత్‌లో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఓటు ఓ వజ్రాయుధంలా ఉపయోగపడుతుంది. ఆయనతో పాటు రాయుడు నాగేశ్వరరావు కూడా ఓటుహక్కును వినియోగించుకున్నారు.

# మండలంలో పోలింగ్ ప్రశాంతం

– ఐదు గంటల వరకు 87.30 శాతం పోలింగ్ నమోదు



జూలూరుపాడు, నవంబర్ 30 – ప్రభాతవార్త: జూలూరుపాడు మండలంలో గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చెదురు ముదురు సంఘటనలు మినహా పోలింగ్ సజావుగా సాగింది. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసింది. బేతాలపాడు పడమటి నర్సాపురం కేంద్రాల్లో ఐదు గంటల తర్వాత కూడా పోలింగ్ కొనసాగింది. మండలంలో మూడు రూట్లుగా విభజించి పోలింగ్‌కు 36 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. మొత్తం 27,632 ఓట్లకు గాను సాయంత్రం 5 గంటల వరకు 22,657 ఓట్లు పోలయ్యాయి. నల్లబండబోడు గ్రామానికి రోడ్డు నిర్మాణం జరగకపోవడంతో గ్రామస్తులంతా ఓటు వేసేందుకు నిరాకరించారు. సమాచారం తెలుసుకున్న ఏఎస్పీ, తహసీల్దార్ శారద, ఎస్సై పురుషోత్తంలు గ్రామానికి వెళ్లి సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఓటింగ్‌కు ఉపక్రమించారు. ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల్లో ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు బారులు తీరి నిలిచారు. గుండ్లరేవు పోలింగ్ బూత్‌లో ఓటింగ్ వేసేందుకు వచ్చిన మహిళలకు కుర్చీలు ఏర్పాటు చేశారు. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధులకు పోలింగ్ సిబ్బంది వలంటీర్లు తదితరులు సహకరించి వీల్‌చైర్లపై తీసుకెళ్లి ఓటు వేయించారు. మండలంలో నూతనంగా ఓటుహక్కు వచ్చిన యువతి యువకులు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోవడం తమకు సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

# చంద్రుగొండలో ప్రశాంతంగా పోలింగ్



చంద్రుగొండ, నవంబర్ 30 – ప్రభాతవార్త: చంద్రుగొండ మండలంలోని 27 పోలింగ్ కేంద్రాల్లో గురువారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలోని పలు చోట్ల ఈవీఎంలు మొరాయించాయి. మండలంలోని బాల్యాతండా గ్రామంలో ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కాగా ఈవీఎం మొరాయించడంతో దాదాపు 20 నిమిషాలు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభించారు. బారులు తీరిన ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎస్సై మాచినేని రవి అక్కడికి చేరుకొని వారికి సర్దిచెప్పారు. వెంటనే టెక్నీషియన్‌లతో సరిచేసి యధావిధిగా పోలింగ్ ప్రారంభించారు. అదే విధంగా రావికంపాడులోను పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించాయి. ఇదిలా ఉండగా రేపల్లెవాడ గ్రామ పంచాయతీలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన గిరిజనులు తమకు పోడు పట్టాలు రాలేదని, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వలేదని, పాఠశాల శిథిలావస్థలో చేరుకున్న పట్టించుకోవడం లేదని గ్రామంలోని సుమారు 250 మంది ఓటర్లు గంటల పాటు ఓట్లు వేయమని నిరసన వ్యక్తం చేశారు. ఓటు బహిష్కరించినట్లు తెలిపారు. తర్వాత ఓ నాయకుడు ఒప్పందంతో వాళ్లంతా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్నిచోట్ల ఈవీఎంల ద్వారా ఓటుహక్కు వినియోగించుకునే తీరు తెలియక వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. పోటీలో నిలబడ్డ అభ్యర్థి కాంగ్రెస్ నుంచి జారె ఆదినారాయణ, బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చ నాగేశ్వరరావు, జనసేన నుంచి ఉమాదేవిలు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్సై రవి సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

# భాగ్యనగరం నుంచి వచ్చి మరీ ఓటు వేసిన ఓటర్లు

– లక్షకు పైగా నిధులు సమకూర్చి ట్రావెల్ బస్సులు సమకూర్చిన నాయకులు



చంద్రుగొండ, నవంబర్ 30 – ప్రభాతవార్త: ప్రతీ ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలి... తమను పరిపాలించే నాయకుడును వారే ఎన్నుకునే విధంగా ప్రతీ ఒక్కరికీ స్వేచ్ఛను కల్పించిన భారత రాజ్యాంగ కర్త మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు అవకాశం కల్పించిన మహానుభావుడు స్ఫూర్తితో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు వందల కిలోమీటర్ల దూరం ఉన్న భాగ్యనగరంలో బతుకుదెరువు కోసం వెళ్లిన చంద్రుగొండలోని పలు కుటుంబాల వారు గురువారం ఉదయం ఏడు గంటలకే ఓటుహక్కును వినియోగించక దునేందుకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. వారంతా క్యూలైన్లలో నిలబడంతో పలువురు ఆశ్చర్య పోయేలా చేసింది. చంద్రుగొండ మండలానికి చెందిన పలు కుటుంబాలు బతుకుదెరువు కోసం భాగ్యనగరం వెళ్లి జీవిస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేనచందుకు ప్రచారాలు హోరాహోరీగా చేపడుతున్నారు. రెండు బస్సుల్లో సుమారు 120 మందికి పైగా ఓటర్లను భాగ్యనగరం నుంచి చంద్రుగొండ పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఇదిలా ఉండగా ఒక్కో బస్సుకు 50 వేలకు పైగా రెండు బస్సులకు గాను లక్షకు పైగా నిధులు సమకూర్చి తమకు ఓటుహక్కు వినియోగించుకునే విధంగా సహకరించిన నాయకులకు ఓటర్లు అభినందనలు తెలిపారు.

# ప్రజాస్వామ్య మనుగడకు ఓటుహక్కు కీలకం

కొత్తగూడెం, నవంబర్ 30 – ప్రభాతవార్త: ప్రజాస్వామ్య మనుగడకి ఐదేళ్లకొకసారి వచ్చే ఎన్నికలు కీలకమని ఆ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకొని తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని బీఎస్పీ కొత్తగూడెం అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా గురువారం ఆయన జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్ సెంటర్ వద్ద 159వ పోలింగ్ బూత్‌లో ఆయన తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆలోచింపజేసి వారిలో చైతన్యం రగిలించడమే బీఎస్పీ పార్టీ మూల సిద్ధాంతమని అన్నారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొత్తగూడెం నియోజకవర్గం అభ్యర్థిగా ఆ విషయంలో తాను సఫలీకృతమైనట్లు తెలిపారు. అదే విధంగా బీఎస్పీకి ఓటు వేసిన ప్రతీ ఒక్క ఓటరుకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

అనంతగిరి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికలు మండల వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమై పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు ఆయా గ్రామాల్లో కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిశాయి.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

మునగాల, ప్రభాతవార్త :



మునగాల మండలంలో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల గురువారం మండలం వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసాయి. మునగాల మండలంలో 22 గ్రామపంచాయతీలు నిర్వహించిన ఎన్నికలు సజావుగా ప్రశాంతం నిర్వహించే విధంగా ఎస్సై లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో బారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ ఎన్నికల నిర్వహణ సాగింది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆయా బూత్‌ల వద్దకు వచ్చి ఓటు వేసి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలలో బందోబస్తు నిర్వహించి పెట్రోలింగ్ వాహనాన్ని తిప్పుతూ ఎలాంటి ఘర్షణ వాతావరణానికి తావుఇవ్వకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు.

## మునగాల మండలంలో 86 శాతం ఓట్లు నమోదు


మునగాల, ప్రభాతవార్త :



మునగాల మండలంలో నిర్వహించిన ఎన్నికల్లో 86 శాతం నమోదైనట్లు ఏఆర్‌వో ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మునగాల మండలంలో 22 గ్రామపంచాయతీలకు 35,837 మంది ఓటర్లు ఉండగా అందులో 31,142 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. దీంతో మండల వ్యాప్తంగా 86 శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్‌లో ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఈవీఎంలు పలు చోట్ల మొరాయించినప్పటికి సత్వరమే చర్యలు చేపట్టి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టామన్నారు.

## ప్రమాదవశాత్తు సాగర్ ఎడమ కాలువలో జారిపడి వ్యక్తి మృతి

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండల కేంద్రంలోని గ్రామ శివారులో ఉన్న సాగర్ ఎడమ కాలువలో ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి పడి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన ఎండి.సర్వరాజ్ అలీ(43) ఆయన భార్య షహనాజ్ వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగం చేస్తున్నారు. దీంతో ఉద్యోగరీత్యా మునగాల మండల పరిధిలోని బరకత్ గూడెం గ్రామంలో ఇల్లు కిరాయి తీసుకొని నివాసం ఉంటున్నారు. భర్త సర్వరాజు అలీ తమ కుమార్తె అసిమాను సాగర్ ఎడమ కాలువలో స్నానం చేసి వస్తామని ఇంట్లో చెప్పి వెళ్లాడు. కుమార్తెను మెట్లపై కూర్చోబెట్టి సర్వరాజ్ కాలువలోకి దిగి స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలువలో జారిపడ్డాడు. అదే సమీపంలో చేపలు పట్టేందుకు వచ్చిన యువకకులు గమనించి సర్వరాజ్‌ను రక్షించేందుకు తమ దగ్గర ఉన్న ఇసురువల వేశారు. వలలో చిక్కిన సర్వరాజు అప్పటికే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## పోలింగ్ సరళి పరిశీలించిన ఎస్పీ రాహుల్‌హెగ్డే

సూర్యాపేటక్రైం, నవంబర్ 30, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలో అంబేద్కర్ నగర్, చింతలచెరువుల, రాజీవ్‌నగర్, బర్లపెంటబజారులలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, పోలింగ్ సరళిని గురువారం పరిశీలించడం జరిగింది. ఎస్పీ వెంట డీఎస్‌పీ నాగభూషణం, పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఉన్నారు.

## ఆలేరులో ప్రశాంతంగా పోలింగ్

ఆలేరు, నవంబర్ 30, ప్రభాతవార్త:



ఆలేరు నియోజకవర్గంలో స్వల్ప సంఘటనలు మినహా గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం పకడ్బంది చర్యలు చేపట్టడంతో అంతా సజావుగా సాగిపోయింది కొన్ని బూతుల్లో ఈవీఎంలు మొరాయింపు మినహా పోలింగ్ ప్రక్రియ అంతాకూడా ప్రశాంతంగా ముగిసింది. ఉత్సాహంగా తరలివచ్చిన ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చాయి. యువత, మధ్య వయసులు, వృద్ధులు ఈసారి ఉత్సాహంగా కన్పించారు. వృద్ధులు, వికలాంగుల కోసం ఎన్నికల కమిషన్ వీల్ చైర్లు ఏర్పాటు చేశారు. కొందరు వృద్ధ ఓటర్లను ఎన్నికల సిబ్బంది వారి ఇళ్లకు వెళ్లి పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చారు. యువ ఓటర్లు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య ఎక్కువ పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చాయి. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరారు.

### కొన్ని బూతుల్లో ఈవీఎం మొరాయింపు

నియోజకవర్గంలో 309 బూత్లు ఉన్నాయి. ఇందులో మొట కొండూరు(211) బహదూర్‌పేట(208) బూతుల్లో ఈవీఎంల బ్యాటరీల డిస్చార్జి కావడంతో కొంత సేపు పోలింగ్‌కు అంతరాయం ఏర్పడింది తుర్కపల్లి మండలం దర్మారంలో ఓటు వేసిన క్రమంలో ఈవీఎం నుంచి బీప్ మనే అబ్దం రాకపోవడంతో ఓటర్లు అభ్యంతరం తెలిపారు. గంటపాటు పోలింగ్ నిలిచిపోయింది. అనంతరం సాంకేతిక సిబ్బంది వచ్చి సరిచేశారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

పెన్‌పహాడ్, నవంబర్ 30, ప్రభాతవార్త:



తెలంగాణ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో బాగంగా మండలంలో గురువారం నిర్వహించిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది మండలంలో 29 గ్రామపంచాయితీలకు గాను మొత్తం 33, 297 మంది ఓటర్లకు పురుషులు 16,400 మంది, మహిళలు 16,895 మంది ఇతరులు ఇరువురు ఓటర్లు ఉండగా ఏర్పాటు చేసిన 40 పోలింగ్ బూతుల్లో 40 ఈవిఎంలల్లో 14081 పురుషులు, 14708 మహిళలు మొత్తం 28789 మంది ఓటు హక్కును వినియోగించుకోగా మండలంలో 86.46 శాతం పోలింగ్ నమోదైనట్లు మండల తాసిల్దార్ మందడి మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ అధికారులు గ్రామపంచాయితీ కార్యదర్శులు బిఎల్వోలు గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికలు

మోతె, నవంబర్ 30, ప్రభాతవార్త:



సార్వత్రిక ఎన్నికలు గురువారం మండలంలో ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం నుంచే ఓటేసేందుకు ఓటర్లు బారులు తీరారు. యువతి, యువకులు ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాలను అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించి ఓటింగ్ సరళి తెలుసుకున్నారు. వృద్ధులను, వికలాంగులను ఓటేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వాహనాలలో తరలించారు. ఓటేసేందుకు ఇతర ప్రాంతాల నుంచి ఓటర్లు గ్రామాలకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఓటింగ్‌లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాను హ్యాట్రిక్ సాధించడం ఖాయం : గాదరి కిషోర్‌కుమార్

తిరుమలగిరి 30 ప్రభాతవార్త




తాను ఈ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి హ్యాట్రిక్ సాధించి అసెంబ్లీలో అడుగుపెడతాననే నమ్మకం ధీమా తనకుందని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఫాతిమా స్కూల్లో ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉన్న ప్రధాన ఆయుధం ఓటు హక్కు అని అది వజ్రాయుధం లాంటిదని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్‌తో పాటు మెజార్టీ అభ్యర్థులంతా విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు. మూడోసారి ముఖ్యమంత్రితో పాటు తాను కూడా శాసనసభలో అడుగు పెట్టనున్నట్లు తెలిపారు. తాను చేసిన నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఈ ప్రాంత ప్రజలు తనకే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు.

వార్త

శుక్రవారం ౦1, డిసెంబర్, 2023 ౯

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలు జిల్లా వ్యాప్తంగా గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరిగింది. ముందు మందకొడిగా సాగిన ఓటింగ్ ప్రక్రియ తర్వాత జోరందుకుంది. ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వందశాతం ఓటింగ్ జరిగేలా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నప్పటికీ ప్రయత్నాలు ఫలించ లేదు. ఓటింగ్‌పై అవగాహన కల్పించేం దుకు కళాజాత బృందాలు, అధికారులు అవగాహన సదస్సులు, పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినా కానీ ఓటర్లు చాలా మంది ఓటు హక్కును వేసేందుకు ముందుకు రాలేదు. భద్రాద్రి జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉండటంతో, మావోయిస్టు ప్రభావితం ప్రాంతం కావడంతో సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్‌కు సమయం కేటాయించడంతో చాలా వరకు ప్రజలు ఈ విషయం తెలియక తమ ఓటుహక్కును వినియోగించుకోలేకపోయి ఉంటారని పలువురు చెప్పుకుంటున్నారు. అయితే కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంతో కొద్దిసేపు ఓటింగ్‌కు అంతరాయం కలిగింది. వెంటనే టెక్నీషియన్లు రంగంలోకి దిగి వాటిని సరిచేశారు.





ఓటేసిన కాంగ్రెస్ నాయకురాలు రేణుకా చౌదరి



కుటుంబ సభ్యులతో కలిసి ఓటేసిన పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి



ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు



మధిర కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం కలెక్టర్ విపి గౌతమ్ దంపతులు




కుటుంబ సభ్యులతో కలిసి ఓటేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా



పాయం వెంకటేశ్వర్లు





భద్రాచలం సీపీఎం అభ్యర్థి కారం పుల్లయ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల



కుటుంబ సభ్యులతో కలిసి ఓటేసిన అశ్వారావుపేట బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా









భద్రాచలం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య





భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్





ఖమ్మం పోలీస్ కమిషన్ విష్ణు ఎస్ వారియర్





భద్రాద్రి జిల్లా ఎస్పీ

వార్త



# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలు జిల్లా వ్యాప్తంగా గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరిగింది. ముందు మందకొడిగా సాగిన ఓటింగ్ ప్రక్రియ తర్వాత జోరందుకుంది. ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వందశాతం ఓటింగ్ జరిగేలా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నప్పటికీ ప్రయత్నాలు ఫలించ లేదు. ఓటింగ్‌పై అవగాహన కల్పించేందుకు కళాజాత బృందాలు, అధికారులు అవగాహన సదస్సులు, పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినా కానీ ఓటర్లు చాలా మంది ఓటు హక్కును వేసేందుకు ముందుకు రాలేదు. భద్రాద్రి జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉండటంతో, మావోయిస్టు ప్రభావితం ప్రాంతం కావడంతో సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్‌కు సమయం కేటాయించడంతో చాలా వరకు ప్రజలు ఈ విషయం తెలియక తమ ఓటుహక్కును వినియోగించుకోలేకపోయి ఉంటారని పలువురు చెప్పుకుంటున్నారు. అయితే కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంతో కొద్దిసేపు ఓటింగ్‌కు అంతరాయం కలిగింది. వెంటనే టెక్నీషియన్లు రంగంలోకి దిగి వాటిని సరిచేశారు.






ఓటేసిన కాంగ్రెస్ నాయకురాలు రేణుకా చౌదరి



కుటుంబ సభ్యులతో కలిసి ఓటేసిన పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి



ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు



మధిర కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం కలెక్టర్ విపి గౌతమ్ దంపతులు



కుటుంబ సభ్యులతో కలిసి ఓటేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా



పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





పాయం వెంకటేశ్వర్లు



భద్రాచలం సీపీఎం అభ్యర్థి కారం పుల్లయ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల



కుటుంబ సభ్యులతో కలిసి ఓటేసిన అశ్వారావుపేట బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా









భద్రాచలం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య





భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్





ఖమ్మం పోలీస్ కమిషన్ విష్ణు ఎస్ వారియర్





భద్రాద్రి జిల్లా ఎస్పీ

# నాపై దాడికి యత్నించారు -కాంగ్రెస్‌వి చిల్లర రాజకీయాలు

### -ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తి లేదు
### -సీఆర్‌పీఎఫ్, ఎస్సైపై ఫిర్యాదు
### -పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా

*పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, నవంబర్30 :*





బీఆర్ఎస్ అభ్యర్థిగా పినపాక నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించే వీలు కల్పించిన ఎన్నికల నియమావళిని పోలింగ్ స్టేషన్ల వద్ద భద్రత నిర్వహిస్తున్న సిబ్బంది ఉల్లంఘించారు.. భద్రతా సిబ్బంది ఆలసత్వాన్ని ఆసరాగా తీసుకుని కాంగ్రెస్ శ్రేణులు నాపై దాడికి ప్రయత్నించాయి, చిల్లర రాజకీయాలు చేస్తే సహించే ప్రసక్తిలేదని ఏ ఒక్కరిని వదలనని పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు హెచ్చరించారు. బుధవారం ఎన్నికలలు జరుగుతున్న పినపాక నియోజకవర్గంలో తన పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ పోలింగ్ తీరును పరిశీలించే క్రమంలో పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం పోలింగ్ కేంద్రానికి చేరుకున్న రేగా కాంతారావును స్థానిక పోలింగ్ భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థిగా తన వద్ద ఉన్న గుర్తింపు కార్డును చూపిస్తూ స్థానిక ఎస్సై, సీఆర్‌పీఎఫ్ బలగాలను తనను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని పలు మార్లు రేగా కాంతారావు సిబ్బందిని కోరినప్పటికీ వారు ఆయనకు అనుమతి ఇవ్వలేదు. ఇదే విషయంపై జిల్లా ఎస్పీతో పాటు ఎన్నికల ఉన్నతాధికారులకు వివరించే ప్రయత్నం చేసి సెల్‌ఫోన్ ద్వారా స్థానిక ఎస్సైతో మాట్లాడించినప్పటికీ వారు తీరు మార్చుకోక పోవడంతో కాంతారావు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా భద్రతా సిబ్బంది, ఎస్సై, కాంతారావుల వాగ్వివాదం చోటుచేసుకుంది. మాటలతో మొదలైన ఈ చిన్న వివాదం తోపులాటకు దారితీసింది. ఇదే అదునుగా భావించిన కాంగ్రెస్ శ్రేణులు ఒక్కసారిగా పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకోవడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య మాటల యుద్ధం కాస్తా ఇరువర్గాలు భౌతిక దాడులు చేసుకునే పరిస్థితికి చేరుకుంది. సమీప పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న మణుగూరు డీఎస్పీ రాఘవేందర్‌రావు సంఘటన స్థలానికి చేరుకుని భద్రతా సిబ్బందిని మందలించారు. పోలింగ్ కేంద్రం లోపలికి వెళ్లిన కాంతారావు తిరిగి బయటకు వచ్చే సమయానికి కాంగ్రెస్ శ్రేణులు ఆయనను తరిమేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఆయన వాహనంపై రాళ్లతో దాడికి యత్నించగా ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుందని బావించిన సీఆర్‌పీఎఫ్, పోలీస్ బలగాలు ఇరువర్గాలపై లాఠీ చార్జ్ చేసి చెదరగొట్టారు. జరిగిన సంఘటనపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు, ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్‌లో సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో పాటు వారి పర్యవేక్షణ అధికారిగా స్థానిక ఎస్సై పై ఫిర్యాదు చేశారు. దీంతో పాటుగా జరిగిన సంఘటన మొత్తానికి సంభందించిన వీడియోలను పోలీస్‌స్టేషన్‌లో అందించడంతో పాటు జిల్లా పోలీస్ అధికారులకు, ఈసీకి ఫిర్యాదు రూపంలో అందజేసి తనపై దాడికి ప్రయత్నించడంతోపాటు తన వాహనంపై రాళ్ల వేసినవారిని, తనను అడ్డుకున్న భద్రతా సిబ్బందిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కాంతారావు కోరారు. ఈ సందర్భంగా మిడియాతో ఆయన మాట్లాడుతూ చిల్లర రాజకీయాలతో తనపై దాడి చేయాలనుకున్న వ్యక్తులను, వారి వెనుక ఉన్న నాయకులను వదిలిపెట్టబోనని ఆయన హెచ్చరించారు. ఫలితాలు వచ్చేవరకు వేచిచూస్తానని గెలిచినా, ఓడినా ఎవరిని వదిలే ప్రసక్తి లేదని ఆయన తెలిపారు.




## మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు

### -83.4శాతం ఓటింగ్ నమోదు



*అశ్వాపురం,నవంబర్30,ప్రభాతవార్త.*

సార్వత్రిక ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. మిట్టగూడెంలో ఈవీఎం మొరాయించడంతో ఆలస్యంగా ఓటింగ్ ప్రారంభమైంది. మల్లెలమడుగులోని 180వ పోలింగ్‌బూత్‌లో వున్న 1064ఓటర్లలో వృద్దులు అధికంగా వుండటంలో పోలింగ్ ప్రక్రియ నిదానంగా కొనసాగింది. మండలంలో 32110మంది ఓటర్లకు 41పోలింగ్ కేంద్రాలు వున్నాయి. మండలవ్యాప్తంగా 83.4శాతం ఓటర్లు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారని తహశీల్దార్ స్వర్ణలత తెలిపారు. మండలంలో అత్యధికంగా మల్లెలమడుగులో 88శాతం పోలింగ్ నమోదైందని సెక్టోరియల్ అధికారి కిషోర్ తెలిపారు. మిట్టగూడెంలో రాత్రి 8గంటలవరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది.

## పోలింగ్ స్టేషన్ అడ్రస్ మార్చినా ఫలితం శూన్యం

### -16కిలో మీటర్లు వెళ్ళి ఓటు వినియోగించుకున్న యువతి



*అశ్వాపురం,నవంబర్30,ప్రభాతవార్త.*

మండలకేంద్రంలోని భారజల కర్మాగార ఉద్యోగులు నివాసముండే గౌతమీనగర్‌లో కొలిశెట్టి ప్రణర్వి ఐదు యేండ్ల క్రితం వేసిన ఓటు పోలింగ్ కేంద్రంలోనే మళ్ళీ నిన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఓటు వేయాల్సి వచ్చింది. ఎన్నికలలో పోలింగ్ స్టేషన్ అడ్రస్ మార్చుకునేందుకు ఎన్నికల సంఘం ఫారం-8తో వెసులుబాటు కల్పించింది. 2018వ సంవత్సరం మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకుంటున్న ఆనందంలో దూరాన్ని లెక్కచేయక సంతోషంగా ఓటు వేసి, మళ్ళీసారికి ఓటుకు ఇంతదూరం రావొద్దని నిర్ణయించుకొని ఫారం-8ను ఉపయోగించుకొని తన ఆధార్ ఇతర డాక్యుమెంట్లు సమర్పించింది. అడ్రస్‌లో ఎపిక్‌నెంబర్‌లో గౌతమీనగర్ స్పష్టంగా వున్నప్పటికీ అడ్రస్ మారకపోవడంతో నిన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మళ్ళీ 16కిలో మీటర్ల దూరంలోవున్న వెంకటాపురం వెళ్ళి తన ఓటుహక్కు వినియోగించుకుంది. ఇప్పటికైనా బూత్‌లెవల్ అధికారులు స్పందించి వెంటనే తన ఓటును గౌతమీనగర్‌కు మార్చాలని కోరుకుంటుంది.

## ప్రశాంతంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికలు

*ఆళ్లపల్లి ,నవంబర్30,ప్రభాతవార్త.*



జిల్లాలోఎజేన్సీ మండలంలోఎస్ఐ రతీష్ ఆద్వర్యంలో భద్రత బలగాల మద్య ఎలాంటి అవంచనీయాలు జరగకుండా గురవారం ప్రశంతంగా ఎన్నికలు జరిగాయి. 11 పోలింగ్ బూతులలో మొత్తం 8681 ఓటర్లు ఉండగా పోలింగ్ అయిన ఓట్లు 7776 అయినట్లు మండలంలో 89% ఓటింగ్ జరిగిందని ఎంపిడీఒ రామారావు తెలిపారు. ప్రజలు ఉదయం 7 గంటలకు పోలింగ్ బూత్‌వద్దకు చేరుకోని ఓటును సద్వినియోగం చేసుకోన్నారు. ప్రజలకు పోలింగ్ సెంటర్లో ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా అన్ని ఎర్పాట్లు చేశారు. వెంకటాపురం పోలింగ్ బూత్‌లో ఓటు వినుగించుకోవటానికి వచ్చిన మహిళ స్పృహ తప్పడంతో తక్షణమె వైద్యసిబ్బంది పభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేయడంతో ఎటువంటి ప్రాణపాయంలేదని డాక్టర్ రేవంత్ అన్నారు. ఏదిఏమైనా ఈ సారి ఎన్నికలు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అదికారులు ముందస్తునుండి జాగ్రత్తలు తీసుకున్నారని ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని హర్షంవెక్తం చేశారు.

# పటిష్ఠ భద్రత నడుమ పినపాక ఎన్నికలు

### -ఏడూళ్ల బయ్యారంలో తోపులాట మినహా అంతా ప్రశాంతం
### -పోలింగ్ కేంద్రాల వద్ద యువ ఓటర్ల సందడి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్30 :*

తెలంగాణ రాష్ట్ర మూడవ శాసన సభకు గురువారం జరిగిన ఎన్నికల్లో పినపాక నియోజకవర్గంలో పటిష్ట భద్రత నడువ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 1,98,402 మంది





ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. సాయంత్రం 5 గంటల వరకు నియోజకవర్గ వ్యాప్తంగా 65.02 శాతం పోలింగ్ నమోదైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. పినపాక నియోజకవర్గంలో ఓటింగ్ ఆద్యంతం అత్యంత ప్రశాంతమైన వాతావారణంలో కొనసాగింది. ఏజెన్సీ ప్రాంతాల్లో ఓటింగ్ తుది సమయాన్ని సాయంత్రం 4 గంటలకు కుదించడంతో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను తరలించడానికి ప్రధాన పార్టీల నేతలు తీవ్ర వత్తిడిని ఎదుర్కొన్నారు. ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభ సమాయానికి ముందే పలు కేంద్రాల వద్ద ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు బారులు తీరారు. సాయంత్రం 4 గంటల వరకే ఓటు హక్కును వినియోగించుకునేలా ఏజెన్సీ ప్రాంతాల్లోని ఓటర్లకు ఎలక్షన్ కమీషన్ గడువు విధించగా పలు పోలింగ్ కేంద్రాల్లో గడువు ముగిసే సమయానికి కూడా ఓటర్లు పెద్ద ఎత్తున క్యూలైన్‌లో బారులు తీరి ఉండడంతో పోలింగ్ కేంద్రంలోకి తుదిగడువు ముగిసే సమయానికి చెరుకున్న ప్రతి ఒక్క ఓటరుకు ఓటు హక్కు వినియోగించుకునే వీలు కల్పించాలన్న ఎన్నికల నియమావళికి లోబడి పలు కేంద్రాల్లో సాయంత్రం 6 గంటలు దాటిన తర్వాత కూడా ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. అనూహ్యంగా పినపాక నియోజకవర్గంలో ఈ ధపా సుమారు 6వేల మంది కొత్త ఓటర్లు తమ ఓటు హక్కును పొందటంతో ఓటు హక్కు వచ్చిన యువ ఓటర్లు తమ తొలి ఓటును వినియోగించుకునేందుకు పలు పోలింగ్ కేంద్రాల వద్ద సందడి చేయడం కన్పించింది. ద్విముఖ పోటీగా పినపాక నియోజకవర్గంలో ఓటింగ్ కొనసాగింది. గతంతో పోల్చితే పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో పార్టీల కార్యకర్తలు నిర్వహించే ప్రచార సందడి అంతగా కానరాలేదు. పోలింగ్ స్లిప్‌లను ప్రభుత్వ యంత్రాంగమే ఇంటింటికీ చేరవేయడంతేతో పాటు పోలింగ్ కేంద్రాల సమాచారాన్ని సదరు స్లిప్‌ల్లో పొందుపర్చడం మూలంగా పోలింగ్ కేంద్రాల వద్ద పార్టీల నేతలకు పెద్దగా పనిలేకుండా పోయింది. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా 244 పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడా కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘనటలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు నడుమ ఎన్నిల ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఎన్నికల గడువు ముగిసే సమయానికి కొద్ది వ్యవధిలో పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించడానికి వెళ్లిన బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావును స్థానిక పోలింగ్ పహారా సిబ్బందిలోపలికి అనుమంతించక పోవడంతో చిన్నపాటి వాగ్వివాదం చోటుచేసుకుంది. అభ్యర్థిగా నియోజకవర్గ పరిధిలోని ఏ పోలింగ్ స్టేషన్‌నైనా తాను సందర్శించే వీలు ఉందని, తాను అభ్యర్థినని లోనికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని రేగా కాంతారావు కోరినప్పటికీ స్థానికంగా సీఆర్‌పీఎఫ్ బలగాలకు దిశ నిర్దేశం



చేస్తున్న ఎస్సై సరైన రీతిలో స్పందించపోవడం మూలంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులకు మధ్య ఘర్షణ వాతావరణంనెలకొంది. స్థానిక డీఎస్పీ సకాలంలో స్పందించడంతో గోడవ సద్దుమనిగినప్పటికీ ఇరువవర్గాల మధ్య ఏర్పడిన ఉద్రిక్త వాతావరణాన్ని చెదరగోట్టేందుకు పోలీస్ లాఠీ చార్జీ చేయాల్సి వచ్చింది. ఇది మినహా నియోజకవర్గంలో ఎక్కడా కూడా ఎటువంటి సంఘటనలు చోటుచేసుకోలేదు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంపై రిటర్నింగ్ అధికారి. భద్రాచలం ఐటీడీఐ పీవో ప్రతీక్‌జైన్ ఎన్నికల సిబ్బందికి, పినపాక నియోజకవర్గ ప్రజలకు, పోటీలో పాల్గొన్న అభ్యర్థులకు, పార్టీల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల అనంతరం కట్టుదిట్టమైన భద్రతల నడుమ ఈవీఎంలను మణుగూరులోని స్ట్రాంగ్ రూం వద్దకు తరలించారు.

# బీఆర్ఎస్ పైసలిస్తానని ఇయ్యలే..!

**-క్యాంపు ఆఫీస్ ఎదుట మహిళల ఆందోళన-పట్టణంలోని పలువార్డుల్లో బీఆర్ఎస్ నాయకులకు నిరసన సెగ**

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
ఇల్లెందు పట్టణంలో గతంలో ఏ ఎన్నికల్లో చూడని విధంగా డబ్బుల పంపిణీపై మహిళలు రోడ్డెక్కారు..గత రెండు రోజులుగా కారు పార్టీ నాయకులు తమకు డబ్బులిస్తానని చెప్పి తిప్పించుకున్నారని అడిగితే ముఖం చాటేయ్యడంతోపాటుగా ఫోన్‌లను సైతం స్విచ్ఆఫ్ చేసుకున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే ఇల్లెందు మున్సిపాలిటీతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన నాయకులు సైతం తమ చేతికి



డబ్బురాలేదని ఎంత చెప్పినా ప్రజలు నమ్మకపోగా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని వార్డుల్లోని ముఖ్యనాయకులు అజ్ఞాతంలోకి పోవడమే కాకుండా ఫోన్‌లను సైతం స్విచ్ఆఫ్ చేసుకోవడం చెప్పుకోదగ్గ విషయం. ఇదిలా ఉంటే పట్టణంలోని కొన్ని వార్డుల్లో డబ్బులను పంపిణీ



చేసినా అరకొరమాత్రమే పంపిణీ చేయడం వల్ల ఆ వార్డుల్లో డబ్బులు అందని వారు నాయకుల ఇండ్ల వద్దకు వెళ్లి గొడవలు సైతం చేయడం జరిగింది. ఉదయం సమయంలో కొన్ని వార్డుల్లో నాయకులు మధ్యాహ్నం 2గంటల వరకు పైసలిస్తాననడంతో ఆయా వార్డుల్లో ప్రజలు ఓట్లు వేయకుండా వేచిచూడటం కొసమెరుపు. ఇచ్చిన సమయం వరకు డబ్బులు ఇవ్వకపోవడంతో కొంత మంది మహిళలు ఏకంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి చొచ్చుకొని పోయి ఆందోళన సైతం చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని ఆందోళన చేస్తున్న మహిళలను అక్కడి నుంచి పంపించేశారు. కారు పార్టీ ముఖ్యనేతలు సైతం షాడో ఎమ్మెల్యే తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. తాము వార్డుల్లో తిరిగే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 17వ వార్డులో తమకు వైస్ ఛైర్మెన్ డబ్బులు ఇవ్వలేదని తనవాళ్లకు మాత్రమే డబ్బులు ఇచ్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటు వేసివచ్చాక సాయంత్రం డబ్బులు ఇస్తానన్నాడని సాయంత్రం వెళ్లి అడిగితే పైసల్లేవ్ అంటూ మహిళలమని కూడా చూడకుండా ఇష్టానుసారంగా మాట్లాడాడని



ఇవి నా ఎన్నికలు కావు నాకు సంబంధం లేదని మాట్లాడుతున్నాడని మహిళలు తెలిపారు. ఏది ఏమైనా ఇల్లెందులో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఎన్నికలు జరిగాయని పైసల కోసం నాయకులను నిలదీసే పరిస్థితికి రాజకీయపార్టీలు దిగజారాయని సీనియర్ రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు పేర్కొంటున్నారు.

# పండుగ వాతావరణంలో సాగిన పోలింగ్ ప్రక్రియ

**కామేపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:**
కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియ పండుగ వాతావరణంలో గురువారం సాగింది.పోలింగ్ కేంద్రం ప్రవేశంలో స్వాగత తోరణాలు, కూర్చునేందుకు కుర్చీలు... ఓటు వేసే గదిలో చీకట్లను చీల్చే వెలుగులు, చెమట పట్టకుండా గాలి పంకాలు.. గోడలపై ఆహ్లాదకర నినాదాలు... అస్వస్థతకు గురైతే అందుబాటులో వైద్య సదుపాయాలు.. ఇలాంటి సకల వసతులను ఏర్పాటు చేశారు.పోలింగ్ కేంద్రం ముఖద్వారాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో తీర్చిదిద్దారు.ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రానికి అందరి కంటే ముందుగా ఉదయం 7గంటలకే విచ్చేసిన ఆర్‌కెపురంకు చెందిన ఓటరు పోలూరి



కళావతికి పూల బొకేను అందించి ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్ రెడ్డి, కామేపల్లి, ఆర్కేపురం పంచాయతీల కార్యదర్శులు పెంద్ర అనిల్ కుమార్, హట్కర్ పార్వతి స్వాగతం పలికారు.అదే విధంగా తొలిసారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు విచ్చేసిన యువ ఓటర్ల కూడా పూల బొకేను అందించి వారు స్వాగతం పలికారు.
ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా సదుపాయాలను కల్పించారు.ఎంపీడీవో



కుడుముల విజయభాస్కర్ రెడ్డి, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, డిఈఈ పోలింగ్ కేంద్రంలో చేసిన ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసి పంచాయతీ కార్యదర్శులు పెంద్ర అనిల్ కుమార్,హట్కర్ పార్వతి, పంచాయతీ సిబ్బందిని అభినందించారు.ఏర్పాట్లు విషయంలో వారు ప్రత్యేక చొరవ చూపటం పట్ల స్థానికులు సైతం హర్షం వ్యక్తం చేసి అభినందించడం జరిగింది.

## ఓటును వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి మురళీనాయక్

**మహబూబాబాద్,నవంబర్30,ప్రభాతవార్త**



మహబూబాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి భూక్య మురళీనాయక్ తన ఓటును వినియోగించుకున్నారు.మున్సిపాలిటి పరిధిలోని రామాస్ జెడ్‌పిఎస్ఎస్ స్కూల్లో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.ప్రతి ఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని కాంగ్రెస్ అధికారం చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్-కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ



**డోర్నకల్,నవంబర్30,ప్రభాతవార్త**
అసెంబ్లి ఎన్నికల నేపథ్యంలో గురువారం డోర్నకల్ నియోజకవర్గంలోని మలైకుంటతండాలోపోలింగ్ కేంద్రం వద్ద బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది.ఒక పార్టీకి చెందిన వారు పోలింగ్‌బూత్‌ల వద్ద ప్రచారం చేస్తున్నారని ఇరుపార్టీలకు చెందినకార్యకర్తల మధ్య ఘర్షణ కాగా విషయం తెలుసుకున్న పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి స్వల్పలాఠీచార్జి చేశారు.

# ఇల్లెందు వార్త



## కోరం కనకయ్య 20వేల మెజారిటీతో గెలుస్తారు: మల్లిబాబుయాదవ్



**కామేపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త :**
పొంగులేటి శీనన్న అండతో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య విజయకేతనం ఎగురవేయనున్నారని, దాదాపు20 వేల మెజారిటీతో గెలుపు ఖాయమైందని పొంగిలేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ విక్టరీ సింబల్ చూపిస్తూ అన్నారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మల్లి బాబు యాదవ్ గురువారం ఓటు హక్కును వినియోగించుకుని తన అనుచరులతో సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఈ రోజు అక్రమాలకు, భూ కబ్జాలకు,అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు తీర్పునిచారని, వాస్తవానికి ఇప్పుడు జరిగిన ఎన్నికలు అధికార అహం కారానికి, ప్రజలకు మధ్య జరిగిన యుద్ధమని, ఈ ధర్మ యుద్ధంలో చివరకు ప్రజలదే పై చేయి అయిందని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు నమ్మి ఓట్లు వేశారని, కోరం కనకయ్య గెలుపు ఖాయం కావటం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్ల నాగేశ్వరరావు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బానోత్ నరసింహా నాయక్, మేకపపోతుల మహేష్, చల్ల మల్లయ్య, డేరంగుల తిరపయ్య, తురక బిక్షం, బండి ఉపేందర్ పాల్గొన్నారు.

## ప్రశాతంగా ముగిసిన పోలింగ్

**మామకన్ను కాచనపల్లిలో ఈవియంల మొరాయింపు**



**గుండాల, నవంబరు 30 ప్రభాతవార్త :**
మండలంలో శాసనసభ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. మామకన్ను, కాచనపల్లి పోలింగ్ స్టేషన్‌లలో ఈవియంలు మొరాయిచడంతో రాత్రివరకు పోలింగ్ కొనసాగింది. ఈ మండలం సమస్యాత్మక ప్రాంతంలో ఉండటంతో 4 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. పోలింగ్ కేంద్రాలలో ఉన్న వారు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం ఓటర్లు 12656 ఉండగా 11227 ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. దీంతో మండలంలో 89.10 శాతం ఓటింగ్ నమోదైనట్లు తహసీల్దార్ రంగా తెలిపారు. మండలంలో ఎక్కడా అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న మహిళనాయకురాలు

**మహబూబాబాద్,నవంబర్30,ప్రభాతవార్త**



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో దుబ్బతండా 10వ వార్డులో మహిళ కాంగ్రెస్ నాయకురాలుదేవి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ చేసిన ఏర్పాట్లుసౌకర్యవంతంగా ఉన్నాయని, ప్రతి ఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవవాలని ఆకాంక్షించారు.

# దమ్మపేటలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రధాన అభ్యర్థులు

*దమ్మపేట, నవంబర్ 30 ప్రభాతవార్త*

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓటింగ్ ప్రక్రియ దమ్మపేట మండలంలో ప్రశాంతంగా ముగిసింది. గురువారం మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండల వ్యాప్తంగా జరిగిన పోలింగ్‌కు ఉదయం 7గంటల నుండే ఓటర్‌లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బూత్‌ల వద్దకు చేరుకున్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వృద్ధులకు, గర్భవతులను, వికలాంగులను బూత్‌వద్దకు తీసుకువచ్చేందుకు గాను ప్రత్యేక వాహనాలు, వీల్‌ఛైర్‌లను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా



నాగేశ్వరావు మండలంలోని నాయుడుపేటలో తమ ఓటు హక్కును వినియోగించుకోగా కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణ గండుగులపల్లిలో, జనసేన అభ్యర్థి ముయ్యబోయిన ఉమాదేవి పట్వారిగూడెంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఒకటి రెండు చోట్ల కొద్దిసేపు ఇవిఎంలు మొరాయించినప్పటికి



పోలింగ్ ప్రక్రియ మాత్రం సాయంత్రం వరకూ సజావుగా, ప్రశాంతంగా సాగింది. ఇదిలా ఉండగా దమ్మపేట మండల వ్యాప్తంగా దాదాపు 71శాతం ఓటింగ్ నమోదు కాబడినట్లు సమాచారం. గత అనగా 2018 అసెంబ్లీ ఎన్నికలను పోల్చుకుంటే ప్రస్తుతం మండలంలో పోలింగ్ శాతం కాస్తతగ్గింది.

# బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం





*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త*

అశ్వారావుపేట అసెంబ్లీ స్థానానికి గాను 14 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా గురువారం జరిగిన ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. గత నెలన్నరగా జరుగుతున్న ఈ ఎన్నికల సంగ్రామంలో అన్ని పార్టీల నాయకులు తమదైన శైలిలో గెలుపుకోసం కృషిచేసి నేటి వరకూ పగలు, రాత్రి కష్టపడి ఎన్నికలను ముగించుకోవడంలో సఫలమయ్యారు. అదే విధంగా అధికారులు కూడా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 184పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. అదే విధంగా సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట చర్యలు చేపట్టారు. ఉదయం 6గంటల నుండే ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏజెంట్‌ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి 7గంటలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభించారు. సిఐ కరుణాకర్ బూత్‌లను పర్యవేక్షించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. తహశీల్దార్ కృష్ణప్రసాద్ ఎప్పటికప్పుడు కేంద్రాలను పర్యవేక్షించారు. ఉదయం నుండే అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్‌లు పెద్ద ఎత్తున తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో సాయంత్రం 4 గంటలకు ఓటు



వేసేందుకు లోపలకు అనుమతించలేదు. అధికారుల నివేదికల ప్రకారం ఉదయం 9గంటలకు 8.61శాతం, 11గంటలకు 23.9శాతం నమోదు కాగా క్రమ క్రమంగా పోలింగ్‌శాతం పెరుగుతూ వచ్చింది. మద్యాహ్నం 1గంటకు 44.3శాతం, 3గంటలకు 63.75శాతం నమోదు కాగా 5గంటలకు 71.8శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపిన సమాచారం. అసెంబ్లీ స్థానానికి గాను జరుగుతున్న ఎన్నికలలో పలువురు విద్యార్థులు మొదటిసారి తమ ఓటుహక్కును వినియోగించుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఇక అభ్యర్థుల్లో ఎవరు గెలుపొందుతారో అనేది డిసెంబర్ 3న తెలియనుంది. అప్పటి వరకూ అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో భద్రంగా ఉంటుంది. అయితే గ్రామాల్లో గెలుపుపై ఎవరికి వారే ఆయా పార్టీల నాయకుల వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో విజయంపై ముమ్మరంగా బెట్టింగ్‌లు కాస్తున్నట్లు సమాచారం. ఏదిఏమైనా ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొనగా డిసెంబర్ 3 సాయంత్రం అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

# బీబీనగర్ మండలంలో ప్రశాతంగా ముగిసిన పోలింగ్

*బీబీనగర్, నవంబర్ 30 ప్రభాతవార్త*

భువనగిరి నియొజవకర్గ ఎన్నికల్లో భాగంగా బీబీనగర్ మండలంలో గురువారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుంచి సాయంత్రం పొద్దు పోయేంత వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. మండలంలో 46 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏ పోలింగ్ కేంద్రాల్లో కూడా ఈవిఎంలు మొరాయించలేదు. కొంత ఆలస్యంగా ప్రారంభమై ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండానే పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల పోలింగ్ కేంద్రాలైన 116,118,119 బూతుల వద్ద ఓటర్లు బారులు తీరి ఉన్నారు. అలాగే బీబీనగర్ మండల కేంద్రంలోని పోలింగ్ బూతు నెం. 141లో సాయంత్రం వరకు ఓటర్లు క్యూలైన్‌లో ఉండి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సారి ఎన్నికల్లో యువతతో పాటు ఓటర్లు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో అధిక శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పెద్ద సంఖ్యలో గ్రామాలకు చేరుకున్నారు. ఉదయం నుంచి వరంగల్–హైద్రాబాద్ జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున వాహనాల రద్దీ నెలకొంది. గూడూరు టోల్‌ప్లాజా వద్ద కిలో మీటర్ల మేర వాహనాల రద్దీ నెలకొంది. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. గూడూరు గ్రామంలో బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నాడు. రంగాపురంలో బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా॥వికాస్ బాటియా తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. వెంకిర్యాల గ్రామంలో మాజీ జెడ్పీ ఛైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, మండల కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పివి.శ్యామ్‌సుందర్‌రావు, రాయరావపేటలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, బీబీనగర్‌లో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, అన్నంపట్లలో రైతు సమన్వయ సమితి కో–ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, నెమరుగొమ్ముల గ్రామంలో సింగిల్‌విండో ఛైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.




## చెదురుమొదురు ఘర్షణలు మినహా ఎన్నికలు ప్రశాంతం

### - తల్లాడలో మండలంలో 87 శాతం పోలింగ్ నమోదు





*తల్లాడ, నవంబర్ 30, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో చెదురుమొదురు ఘర్షణలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 87 శాతం పోలింగ్ నమోదైంది. సమస్యాత్మక గ్రామాల్లో సైతం మండలాధికారులు ఘర్షణలకు తావు లేకుండా ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించారు. ఉదయం తల్లాడ, అన్నారుగూడెం గ్రామాల్లో కొద్ది సేపు ఉద్రిక్తత నెలకొన్నా ఎస్సైపి. సురేష్ ఆధ్వర్యంలో పోలీస్‌లు రంగంలోకి దిగి ఆందోళనకారులను చెదరకొట్టారు. మల్లారంలో ఓ బూత్, నారాయణపురం, తల్లాడలలో ఒక్కో బూత్‌లలో



పోలింగ్ సరళిలో జాప్యం జరిగింది. నారాయణపురంలో ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, అన్నారుగూడెంలో తహశీల్దార్ వి. రవికుమార్, మల్లారంలో ఏఓ యండి. తాజుద్దీన్‌లు ఇబ్బందికలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో పంచాయితీ ఈఓ వై. సువర్ణ ఉమ ఎప్పటికప్పుడు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో పోలీస్‌ల నిర్లక్ష్యం కొట్టచ్చినట్లు కనబడింది. ఆరు బూత్‌లకు ఒక్కరిద్దరే సిబ్బంది ఉండటం, పశ్చిమ బెంగాల్‌కు చెందిన సిఆర్‌పిఎఫ్ జవాన్లు కేవలం బూత్‌ల వద్దే పర్యవేక్షించడంతో సమస్యలు తలెత్తాయి. వికలాంగులు, వృద్దులను వాలంటీర్లు ప్రత్యేక వీల్ చైర్ల ద్వారా



పోలింగ్ కేంద్రాలకు తరలించారు. వైరా జట్పీటిసి నంబూరి కనకదుర్గ తల్లాడలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ సరళిని స్థానిక తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి, సిపిఎం అభ్యర్థి మాచర్ల భారతి, బిజెపి అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు, స్వతంత్ర్య అభ్యర్థులు నారపోగు ప్రసాద్, మోదుగు చలపతిరావు, మేడి బసవయ్యలు పర్యవేక్షించారు.

# సింగరేణి మండలంలో 82 శాతం పైగా పోలింగ్

*- మూడు గంటలు సమయానికి 66శాతం నమోదు-మంగలి తండాలో 95 ఐదు శాతం ఓట్లు- పేరుపల్లిలో మొరాయించిన ఈవీఎం*

**కారేపల్లి,నవంబర్ 30, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వైరా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల సింగరేణి మండలంలో గురువారం జరిగిన ఎన్నికల్లో మండల వ్యాప్తం 82 శాతం పైగా ఓట్లు నమోదు అయ్యాయి పేరుపల్లి గ్రామంలో





మొత్తం 2274 ఓట్లలో 1906 మంది వినియోగించుకొని 83.81 శాతం నమోదయింది. పైగా పోలింగ్ ఉదయం ప్రారంభం కాగానే భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకున్నారు మధ్యాహ్న సమయానికి 55 శాతం పైగా పోలింగ్ పూర్తియింది రెండు గంటల సమయం వరకురేగేల గూడెం పోలింగ్ బూతు లో 80శాతం పైగా ఓటర్లు ఓటు వేయగా మంగళీ తండా గ్రామంలో 95 శాతం పైగా ఓటర్లు మూడు గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతతో ఎన్నికలు జరిగాయి



మండల వ్యాప్తంగా మొత్తం 45011 ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 22178 మంది ఓటర్లు ఉండగా, 22830 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు నిఘాల మధ్య ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది సమస్యాత్మక గ్రామాలను 13 గుర్తించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా



ముందస్తు చర్యలు చేపట్టడంతో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది పోలింగ్ జరిగే ప్రాంతాలో దివ్యాంగులకు గాయాల పాలైన వారికి వీల్ చైర్ ఏర్పాటు చేసి పోలింగ్ సిబ్బంది సహకరించారు శాంతి భద్రతల విషయమై పోలీస్ శాఖ తీసుకున్న చర్యల ఫలితంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క ఓటరు వోట్ హక్కును వినియోగించుకున్నారు మొదటిసారిగా ఓటు హక్కును పొందిన యువ ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు.

# కొణిజర్ల మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు





**కొణిజర్ల,నవంబర్30,(ప్రభాతవార్త):** తెలంగాణ వ్యాప్తంగా జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రజలుప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలకు ఆయా గ్రామాల్లో నియమించిన ఎన్నికల సిబ్బంది, పోలీస్ బందోబస్తుతో సమర్థవంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించారు. ప్రత్యేకంగా వైరా ఏసిపి రెహమాన్ వివిధ గ్రామాల్లో ఓటింగ్ బందోబస్త్ తీరును పరిశీలించి ఆయా గ్రామాల సిబ్బందికి తగు సూచనలు చేసి ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు,యువత ఉత్సాహంగా ఓటు వేయడానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నమునగాలలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొని వేలుకి వేసిన సిరా గుర్తు చూపిస్తూ అభివాదం చేసి ఆనందాన్ని చాటారు.

# అధికారుల సమన్వయంతో పోలింగ్ విజయవంతం

## - పినపాకలో 80 శాతం పోలింగ్-రేగా రాకతో ఉద్రిక్తత.. పోలీసుల రంగ ప్రవేశం

**పినపాక, నవంబర్ 30, (ప్రభాతవార్త)** పినపాక మండల వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ అధికారుల సమన్వయంతో గురువారం సజావుగా జరిగిందని, 80 శాతం పోలింగ్ నమోదు అయిందని మండల రెవెన్యూ తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలిపారు. ఉదయం ఆరు గంటలకు మొదలైన ఎన్నికల ప్రక్రియ సాయంత్రం నాలుగు గంటలకు ముగియాల్సి ఉండగా దుగినేపల్లి, సింగిరెడ్డిపల్లి గ్రామాల పోలింగ్ కేంద్రాలలో సాయంత్రం 8 గంటల వరకు కొనసాగిందని ఆయన అన్నారు. సెక్టార్ అధికారులు అయిన ఏఇ విజయకృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వర్‌రావు, ఎంపిడిఓ చంద్రశేఖర్ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటింగ్ ఆలస్యం అయినా తగిన చర్యలు తీసుకున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా ఎన్నికలు సజావుగా



జరగానికి సహకరించిన అధికారులకు ప్రత్యేక అధికారులకు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

మండల పరిధిలోని ఇ.బయ్యారం పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలింగ్ కేంద్రాల పరిశీలనకు వెళ్లతున్న తనను అడ్డుకున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు స్థానిక ఇ.బయ్యారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇ.బయ్యారం పోలింగ్ స్టేషన్ పరిధిలో సాయంత్రం 3.30 గంటల సమయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు పోలింగ్ కేంద్రానికి వచ్చే ప్రయత్నం చేయడంతో కేంద్ర బలగాలు, సిఆర్పీఎఫ్ బలగాలు ఆయనను ఆపే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంలో తాను ఎమ్మెల్యే అభ్యర్థిని ఖచ్చితంగా పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించాలని, తనను ఆపే అధికారం లేదని, జిల్లా ఎస్పితో రేగా ఫోనులో మాట్లాడారు. ఘటన స్థలానికి చేరుకున్న డిఎస్పీ రాఘవేంద్రరావు అక్కడ ఉన్న కాంగ్రెస్, టిఆర్ఎస్ కార్యకర్తలను చెదరగొట్టి రేగా కాంతారావును పోలింగ్ కేంద్రానికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఘటన పరిస్థితులను స్థానిక బిఆర్ఎస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు.




## తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువకులు



**కారేపల్లి, నవంబర్ 30, (ప్రభాతవార్త) :** రాష్ట్రవ్యాప్తంగా గురువారం జరిగిన శాసనసభ ఎన్నికల్లో సింగరేణి మండలంలో తొలిసారి యువకులు వినియోగించుకున్నారు. ఓటు నమోదు కోసం గతంలో ఒక తేదీ మాత్రమే ఉండగా ఈ సారి ఎన్నికల కమిషన్ అర్హులైన యువకుల అందరికీ ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో అనేకసార్లు ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు సైతం 18 సంవత్సరాల నుండిన యువకులందరూ ఓటు నమోదు చేసుకునే అవకాశం కల్పించడంతో అధిక సంఖ్యలో యువకులు ఓటు హక్కు పొందారు. ఇందులో భాగంగా మండల కేంద్రమైన కారేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో యువకులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.నోట్ పోటో కలదు

## ట్రాన్స్ జెండర్‌గా మొదటి ఓటు నమోదు

**కారేపల్లి, నవంబర్ 30, (ప్రభాతవార్త) :**



ఎన్నికల ప్రక్రియలో లో ట్రాన్స్ జెండర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సమాజంలో వివక్షకు గురవుతూ జీవనం సాగిస్తున్న చాలా మంది ట్రాన్స్ జెండర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు మేము సైతం అంటున్నారు. ట్రాన్స్ జెండర్లు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో గురువారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. సింగరేణి మండలం కారేపల్లి గ్రామానికి చెందిన వేమూరి కీర్తి ట్రాన్స్ జెండర్ గా మొదటిసారి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వేమూరి కీర్తి మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ఎటువంటి ప్రలో భాలకు లొంగకుండా అందరూ తమ ఓటు హక్కును నిష్పక్షపాతంగా వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. సింగరేణి మండల పరిధిలో ట్రాన్స్ జెండర్ గా మొదటి ఓటును వేసినందుకు తను ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు.

## మేళ్ళచెరువు మండలంలో ప్రశాంతంగా పోలింగ్

**మేళ్ళచెరువు నవంబర్ 30 (ప్రభాతవార్త)** మండలకేంద్రమైన మేళ్లచెరువులో,మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కప్పల కుంటతండాలో ఈవీఎం 10నిమిషాలు మొరాయించగా దాని స్థానంలో మరొకటి ఏర్పాటు చేశారు. పార్లమెంట్ సభ్యులు,హుజూర్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పోలింగ్ కేంద్రాలను,ఓటింగ్ తీరును పరిశీలించారు. మండలంలోని పలు గ్రా మాల్లో ఓటర్లతో మాట్లాడారు. వృద్ధులకు, వికలాంగులకు మూడుచక్రాల సైకిళ్ల సౌకర్యం ఏర్పాటు చేశారు. కొన్ని గ్రామాల్లో ఓటర్లు క్యూలైన్లలో నిలబడి ఓటు హక్కును ఉపయోగించు కున్నారు. మొత్తంమీద మండలంలో ఎన్నికల హడావుడి పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

# సత్తుపల్లి నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతం

## - సత్తుపల్లిలో 84 శాతం పోలింగ్ నమోదు -పోలింగ్ బహిష్కరించిన సత్యంపేట గ్రామస్థులు

*సత్తుపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గంలో గురువారం జరిగిన పోలింగ్ అక్కడక్కడా స్వల్ప ఘర్షణల మినహా నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగింది. నియోజకవర్గంలో సత్తుపల్లి, తల్లాడ, కల్లూరు, వేంసూరు, పెనుబల్లి మండలాల్లో ఉదయం నుండి పోలింగ్ మందకోడిగా జరిగి క్రమేపి పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. ఉదయం



7. గంటలకు సత్తుపల్లి నియోజకవర్గంలో 12. 08 శాతం పోలింగ్ నమోదు కాగా, 11 . గంటలకు 32.57 శాతం, మధ్యాహ్నం 1. గంటలకు 44.86 శాతం, 3. గంటలకు 63.07 శాతం, 5. గంటలకు 84 శాతం చొప్పున పోలింగ్ దశల వారిగా పెరుగుతూ వచ్చింది. అక్కడక్కడా నియోజవకర్గంలో సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు మండలాల్లో అక్కడక్కడా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల



కార్యకర్తల మధ్య పోలింగ్ కేంద్రాల వద్ద కొంత స్వల్ప ఘర్షణల మినహా, ఎలాంటి అవాంఛీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. సత్తుపల్లి మండలం, సత్యం పేట గ్రామస్థులు తమకు గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని, తాము ఎన్నికలను బహిష్కరిస్తున్నామని పోలింగ్ కేంద్రాలకు వెళ్లకుండానే వారు నిరాకరించారు.



నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కల్లూరు ఏసిపి బి. రామానుజం, సత్తుపల్లి సీఐ జె. మోహన్‌బాబుల పర్యవేక్షణల పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. మండలంలోని బేతుపల్లి గ్రామంలో 236 బూత్ నెంబర్‌లో ఈవిఎంలు నిధానంగా నడవడంతో అక్కడ పోలింగ్ రాత్రి వరకు కొనసాగుతూనే ఉంది. స త్తుపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఆయన సతీమణి మహాలక్ష్మీ, కుమారులు తమ ఓటు



హక్కును వినియోగించుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.రాఘమయి స త్తుపల్లిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ పోలింగ్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉదయం 7. గంటల నుండి 11 గంటల వరకు మందకోడిగా సాగగా, క్రమేపి పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. మండలంలోని పలు గ్రామాలలో ఈవిఎంలు నిధానంగా నడవడంతో వార్త రాసే సమయానికి ఆయా గ్రామాలలో పోలింగ్ కొనసాగుతూనే ఉ ంది.

# నేలకొండపల్లిలో పోలింగ్ ప్రశాంతం

### -మండలంలో 82శాతం పోలింగ్

*నేలకొండపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:*

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంకు గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ నేలకొండపల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసింది.



సాయంత్రం 5గంటల కల్లా మండలంలో దాదాపు 82శాతం పోలింగ్ జరిగినట్లు అధికారుల అంచనా. మండలంలో మొత్తం 49,332 మంది ఓటర్‌లు ఉండగా అందులో పురుషులు



23,649 మంది, మహిళలు 25,682 మంది ఉన్నారు. ఉదయం 7గంటలకు ప్రారంభమైన ఓట్ల పోలింగ్ 10 గంటల కల్లా 12శాతం పోలింగ్ జరిగింది. ఆతర్వాత కొంత సేపు మందకోడిగా సాగినా ఆతర్వాత పోలింగ్ వేగం పుంజుకుంది.



మధ్యాహ్నం 3గంటల కల్లా దాదాపు 68శాతం పోలింగ్ జరిగింది. ఓటింగ్ సందర్భంగా కొన్ని



గ్రామాలలో రాజకీయ పార్టీల కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణలు మినహా మొత్తం మీద పోలింగ్ ప్రశాంతంగానే సాగింది. ఎన్నికల పోటీలో పాల్గొన్న బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బిజెపి అభ్యర్థి నున్నా రవికుమార్, బిఎస్‌పి అభ్యర్థి అల్లిక వెంకటేశ్వరరావు వివిద గ్రామాలలోని పోలింగ్ బూత్‌లను సందర్శించి పోలింగ్ సరళిని ప్రత్యక్షంగా పరిశీలించారు. సాయంత్రం 5గంటలకు పోలింగ్ కేంద్రాలలో ఉన్న ఓటర్‌లను మాత్రమే అధికారులు ఓటింగ్‌కు



అనుమతించారు. ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి





బంధోబస్తు చర్యలు చేపట్టారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

*చింతలపాలెం నవంబర్ 30 ప్రభాతవార్త*

చింతలపాలెం మండలంలో తెలంగాణ సార్వ త్రిక ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి.ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకుపోలింగ్ నిర్వహించారు.ఉదయం మందకొడిగా మొదలైన పోలింగ్ కొంత సమయం తర్వాత పోలింగ్ ఊపందుకుంది.వృద్ధులు,వికలాంగులు సైతం ఓటుహక్కును వినియోగించుకున్నారు.మండలకేంద్రంలో మొత్తం 36 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకోగా మొట్టమొదటగా ఓటు వచ్చిన యువతీ యువకులు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు.చింతలపాలెం మండలంలో 90.26 శాతంగా పోలింగ్ నమోదైంది.ఇందులో అత్యధికంగా పీక్లానాయక్‌తండా గ్రామంలో 95.92శాతంగాను,అత్యల్పంగా దొండపాడు గ్రామంలో 85.11 శాతంగాను పోలింగ్ నమోదైంది.




## కల్లూరు మండలంలో ప్రశాంతంగా పోలింగ్



*కల్లూరు, నవంబర్ 30, ప్రభాతవార్త*

కల్లూరు మండలంలో అసెంబ్లి ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా సాగింది. మండలంలోని 31 గ్రామ పంచాయితీలలో ఏర్పాటు చేసిన 63 పోలింగ్ బూత్‌లలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా పోలిస్‌లు పటిష్ఠమైన భద్రతా ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఇతర రాష్ట్రాలకు చెందిన పోలీస్ బలగాలు భారీగా మొహరించాయి. మండలంలో పోలింగ్ సరళిని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పరిశీలించారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువతీ యువకులు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని మర్లపాడు, రఘునాథగూడెంలలో ఈవిఎంలు మొరాయించడంతో రెండు గంటలు పోలింగ్ ఆలస్యమైంది. పోలింగ్ శాతం 79.9 పూర్తైనట్లు అధికారులు పేర్కొన్నారు.

## తన ఓటును వేరొకరు వినియోగించారని బాధితుని ఆవేదన

*మహబూబాబాద్,నవంబర్30,ప్రభాతవార్త*

అసెంబ్లి ఎన్నికల నేపథ్యంలో గురువారం జరిగిన పోలింగ్‌లో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోలింగ్‌కేంద్రంలో వాంకుడోతు శ్రీను అనే వ్యక్తి తన ఓటును వెరొకరు వినియోగించుకున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. విషయాన్ని బూత్‌లో ఉన్న ఎన్నికల అధికారులకు తెలుపగా వారు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలకు అధికారులే పూర్తి బాధ్యత వహించాలని తెలిపారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సందర్శన




*తల్లాడ, నవంబర్ 30, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో ఓటు వేసే వారి కోసం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫస్ట్ ఎయిడ్ కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. మాలతి పరిశీలించారు. మండల వ్యాప్తంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచగా ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట సిహెచ్‌ఓ జి. భాస్కర్, సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో ప్రశాతంగా ముగిసిన పోలింగ్

*చౌటుప్పల్, నవంబర్ 30 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలంలో గురువారం నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప్ తంగా మొత్తం 62869 మంది ఓట్లకుమహిళలు 31362, పురుషులు 31506, ఒక్క ఓటు ఇతరులు ఉండగా మొత్తం 58453 మంది ఓట్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 29296, మహిళలు 29157 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 92.98 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది.

# బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం

**- ఏజెంట్ల సమక్షంలో బాక్సులకు సీల్లు**

**- పోలింగ్ సామగ్రిపై అప్రమత్తత**

**- మెటీరియల్ తరలింపులో జాగ్రత్తలు**

**- ముగిసిన మలిఘట్టం**

*రఘునాథపాలెం ప్రభాతవార్త, :*

సాధారణ ఎన్నికల పోలింగ్ మలిఘట్టం ముగిసింది పోలింగ్ కేంద్రాల వారీగా ఉదయం



నుంచి రాత్రి వరకు పోలింగ్ విధుల్లో పాల్గొన్న పోలింగ్ అధికారులు సహాయ సిబ్బంది పోలింగ్ బాక్సులను తరలించే ప్రక్రియలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అప్రమత్తం చేశారు. పోలింగ్ ముగిసిన తదుపరి జిల్లా ఎన్నికల



రిటర్నింగ్ అధికారి నియోజకవర్గ అధికారి సహాయ అధికారికి పలుసూచనలు చేశారు. నిర్దేశించిన సమయం కన్నా పోలింగ్ ప్రక్రియ రాత్రి వరకు కొనసాగడంతో ఏజెంట్లను పోలింగ్ కేంద్రాలనుండి బయటకు వెళ్లకుండా కట్టుదిట్టం చేశారు. ఇవియంలను ఏజెంట్ల సమక్షంలోనే బ్యాలెట్ బాక్సులకు సీల్డు వేశారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి కేటాయించిన వాహనాల్లో బ్యాలెట్ బాక్సులు వివి ప్యాట్‌లు, పోలింగ్ అధికారులు సిబ్బందితో బందోబస్తు మధ్య పొన్నేకల్ లోని చైతన్య కిట్స్ కళాశాల్లో అప్పగించారు. అక్కడ వుంచిన బ్యాలెట్ బాక్సులకు గట్టి భద్రతా చర్యల



మధ్య కేంద్ర బలగాలను నియమించారు. దీంతో ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు సిబ్బంది బ్యాలెట్ బాక్సులు అప్పగించి తిరుగుముఖం పట్టారు. ఇదిలావుండగా ఈ నెల 3వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అధికారులు అన్నీ ఏర్పాట్లు చేయడానికి తలమునకలయ్యారు.




## ఓటుహక్కు వినియోగించుకున్న ప్రముఖులు

**- తుమ్మల, శ్రీకాంత్, పువ్వాడ, వద్దిరాజు, నామా, విష్ణువారియర్**

*రఘునాథపాలెం ప్రభాతవార్త, నవంబర్ 30:*

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను పురస్కరించుకొని గురువారం ఓటుహక్కును వినియోగించుకన్న ప్రముఖులు ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం అని దీని విలువ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని ప్రతిఒక్కరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరుతూ ఓటర్లను చైతన్య పరచారు. సిట్టింగ్ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, వసంతలక్ష్మి ,డాక్టర్ నయన్, డాక్టర్ అపర్ణతో కలిసి ఓట్లు వేశారు. సిపిఐ జాతీయ నాయకుడు పువ్వాడ నాగేశ్వరరావు, విజయలక్ష్మి దంపతులు కుటుంబసభ్యులు వెంటరాగ ఓటు వేశారు. కాంగ్రెస్ అభ్యర్ధి తుమ్మల నాగేశ్వరరావు సతీమణి భ్రమరాంబతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, విజయలక్ష్మి దంపతులు, లోక్‌సభ సభ్యులు నామా నాగేశ్వరరావు ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి వారివారి సహచరులతో కలిసి ఓట్లు వేసుకున్నారు. జిల్లా పోలీస్ కమీషనర్ విష్ణు వారాయర్ దంపతులు కూడా సమీపంలోని పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటుహక్కును వినియోగించుకున్నారు. మమత సొసైటీ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ, వారి కుటుంబ సభ్యులతో కలిసిఓటుహక్కులో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్ధి నాగేశ్వరరావు ద్విచక్ర వాహనంపై రఘునాథపాలెం, వి వెంకటాయపాలెం పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఎన్నికల సరళిని పరిశీలించారు. సిపియం అభ్యర్ధి ఎర్రా శ్రీకాంత్ దంపతులు ఓటుహక్కు వినియోగించుకున్న అనంతరం పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసిన సిరా చుక్కను చూపించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటువేసిన అనంతరం కుటంబసభ్యులతో కలిసి వివిధ పార్టీల నేతలు ఓటర్లకు అభివాదం చేస్తూ ఆప్యాయతను చాటుకున్నారు.

# - పల్లెల్లో పోలింగ్ నిర్వహణ ప్రశాంతం

***- తొలిసారి ఓటుహక్కు వినియోగించుకున్న యువతి, యువకులు***

***- 144 సెక్షన్ అమల్లోవున్నా పర్యవేక్షణ శూన్యం***

***- సమస్యాత్మక ప్రాతాల్లో పోలింగ్ ప్రక్రియ***

***- కేంద్ర ఎన్నికల పరిశీలకుడు ఆకస్మిక తనిఖీ***

*రఘునాథపాలెం ప్రభాతవార్త, నవంబర్ 30:*

తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ గురువారం ప్రశాంతంగా ముగిసింది. అక్కడక్కడ స్వల్ప సంఘటనలు వాగ్వాదాలు, ఘర్షణలు, పరస్పర సంఘటనలు మినహా జరిగిన ఎన్నికల పోలింగ్ లో అధికార యంత్రాంగం ఊపిరి



పీల్చుకుంది. పల్లెల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఉదయ 7 గంటలకే ఎన్నికల అధికారులు సిబ్బంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకునేందుకు వారి రాక కోసం నిరీక్షించారు. పల్లెల్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు మొత్తం 54 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రఘునాథపాలెం మండల వ్యాప్తంగా 39,822 మంది స్త్రీ, పురుష ఓటర్లు కలరు, ఈసారి ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి వరుస క్రమంలో బారుల తీరి కనిపించారు. అత్యధికంగా గిరిజన తండాలున్న మండలంలో మహిళా ఓటర్లే పోలింగ్ ప్రక్రియలో అధికంగా కనిపించారు. ఈ ఎన్నికలలో 80 ఏళ్ల



పైబడిన వృద్దులు చేతికర్ర సహాయంతో దివ్యాంగులు ఇతరుల సహకారంతో ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఉదయం మందకొడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నంతో ఊపందుకుంది. నువ్వా నేనా అన్న రీతిలో గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తు ఉన్నప్పటికి ప్రధాన పార్టీల నాయకులు కార్యకర్తలు బూతుల్లోకి ప్రవేశించి నిబందనలు ఉల్లఘించారు. పోలీసులు సైతం పలుమార్లు హెచ్చరించినప్పటికీ వారికి తెలుగు రాకపోవడంతో కొన్ని కేంద్రాల్లోకి రాకపోకలు సాగిస్తు ఓటర్లను ప్రభావితం చేసే క్రమంలో వారిని బయటకు



పంపడానికి నానాతంటాలు పడ్డారు. ఈ మూడు రాష్ట్రాల పోలీసులు ఆయుధాలతో బందోబస్తు పర్యవేక్షించినా చివరకు శూన్యం తప్ప ఏమీ చేయలేక చేతులు ఏత్తేశారు. తొలిసారి 18 ఏళ్లు నిండిన వారికి ఓటుహక్కు రావడంతో యువతి, యువకులు ఓటును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో సిట్టింగ్ అభ్యర్ధి పువ్వాడ అజయ్‌కుమార్ సందర్శించి ఓటర్లను ఆకట్టుకున్నారు. ఇదిలావుంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో వీల్‌ఛైర్లు, మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లను సైతం ఏర్పాటు చేశారు. జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేకంగా ఐటిబీటి సిబ్బందిని నియమించడంతో వారు విధులు నిర్వహించారు. అదనపు ఎన్నికల అధికారి రఘునాథపాలెం తాహశీల్దార్ లూథర్‌విల్సన్ అన్ని పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తు పోలింగ్ కేంద్రాల్లో



తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు పాలేరులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన తన స్వగ్రామం మంచుకొండలో మంద సంజీవరావు తన ఓటు వేశారు. వేపకుంట్ల పోలింగ్ కేంద్రాన్ని కేంద్ర ఎన్నికల పరిశీలకులు తుషాహరమహంతి ఆకస్మికంగా





సందర్శించి తనిఖీలు పోలింగ్ సరళిని పరిశీలించారు. వి.వి.పాలెం పోలింగ్ కేంద్రంలో డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య ఓటు వేశారు. మంత్రి పువ్వాడ ఎన్నికల ఏజెంట్ కుర్రా భాస్కర్‌రావు అన్నీ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఖమ్మంలోని అభ్యర్థి క్యాంపు కార్యాలయానికి సమాచారం అందించారు.



# భద్రత నడుమ పోలింగ్

**-ఊపిరిపీల్చుకున్న పల్లెజనం**
**-పోలింగ్ సమయంలో మందుపాతర కలకలం**
**-నిర్వీర్యం చేసిన పోలీసులు**
**-మండలంలో 83 శాతం పోలింగ్ నమోదు**



చర్ల ప్రభాతవార్త: అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ఏజన్సీ ప్రాంతంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 83 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో ఎటువంటి అలజడులు జరుగుతాయో అన్న ఆందోళన ఈ ప్రాంత ప్రజల్లో నెలకొంది. అత్యంత సమస్యాత్మకమైన ప్రాంతాలలో ఉన్న పోలింగ్ బూత్‌లను ముందస్తుగానే తమ ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు ఓటింగ్ వచ్చే వారిని ప్రధాన రహదారిపై వెళ్లే వారిని ఆపి క్షుణ్ణంగా తనిఖీలు చేసి, అప్పుడు అనుమతి ఇచ్చారు. గత రెండు రోజుల క్రితం పూసుగుప్పలో జరిగిన సంఘటన నను దృష్టిలో ఉంచుకొని భద్రతను మరింత కట్టుదిట్టం చేసారు. మావోయిస్టు ప్రభావిత ప్రాం తాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలైన ఉంజుపల్లి తిప్పాపురంలో ఓటింగ్ ముగిసిన తర్వాత అత్యంత భద్రత నడుమ ఈవిఎంలను తరలించారు.

**-మందకొడిగా సాగిన పోలింగ్**

ఉదయం ఏడు గంటల నుండే పోలింగ్ ప్రక్రియ మొదలు కావడంతో ఓటర్ల క్యూలైన్‌లో బారులుతీరారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ఉంజుపల్లి తిప్పాపురంలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు మారుమూల గ్రామాల ఓటర్లకు ఈవిఎంలపై అవగాహనకల్పించలేదు. దీంతో తిప్పాపురంలో ఓటింగ్ ప్రక్రియ మందకొడిగా సాగడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మంచినీటి సదుపాయం సైతం సక్రమంగా కల్పించలేదని ఆదివాసీలు ఆరోపించారు. ఒకటి రెండు చోట్ల ఈవిఎంలు కాస్తా మొరాయించాయి.

**-మందుపాతర కలకలం**

ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతున్నాయని అనుకున్న తరుణంలో మందుపాతర కలకలం రేగడంతో ప్రజలు ఒకింత ఆందోళనకు గురయ్యారు. చర్ల మండల పరిధిలోని కలివేరు పెదమిడిసిలేరు ప్రధాన రహదారిపై బి.కొత్తూరు సమీపంలోని కల్వర్ట్ పక్కన మావోయిస్టుల మందుపాతర అమర్చారు. దీనిని పోలీసులు సకాలంలో గుర్తించి వెలికితీయడంతో పెను ప్రమాదం తప్పింది. మొత్తం మీద ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో ప్రజలు, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

# నిశబ్ధ ఓటింగ్‌తో' ఇవిఎం'ల్లో అభ్యర్ధుల భవిత్యం

**-ఆరు గ్యారంటీలకు గ్రామాలలో 'హస్తం'కు మద్దతు**
**-'కారు'కు కలిసిరాని దళితబంధు,అభివృద్ధి హామీ**
**-నామమాత్రానికే పరిమితమైన 'సిపిఎం'**
**-బిఆర్‌ఎస్‌కు తోడైన కాంగ్రెస్ 'క్రాస్'ఓటింగ్**
**-కూటమికి కలిసొచ్చిన తెదేపా,సిపిఐ ఓట్లు**
**-'సిఎం' స్థానంగా మారనున్న మధిర?**

మధిర,నవంబర్30ప్రభాతవార్త

మేధావులకు రాజకీయ వేత్తలను దేశానికి అందించిన మధిర నియోజకవర్గం ఆదిశలోనే గురువారం జరిగిన సాధారణ ఎన్నికల పోలింగ్‌లో తమ ఓటును రాజకీయపార్టీల అంచనాలకు అందకుండా నిశబ్ధత(సైలెంట్)తో రహస్య ఓటింగ్‌ను వేసి అభ్యర్ధుల భవితవ్యాన్ని నిర్దేశించారు. పదేళ్లకాలంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత కాంగ్రెస్‌పార్టీకి సానుకూలంగా మారిన పరిస్థితుల ప్రభావం మధిర సెగ్మెంట్‌పై చూపింది. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరుగ్యారెంటీలు, ప్రత్యేకించి డిక్లరేషన్లు గ్రామీణస్థాయిలో పెద్ద ఎత్తున సానుకూలంగా మారింది. దీనికి తోడు నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ,సిపిఐ పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో పనిచేయడం తో కాంగ్రెస్‌పార్టీకి అన్నిమండలాల్లో కలిసివచ్చిందని చెప్పవచ్చు. ప్రధానంగా ముదిగొండ, చింతకాని, బోనకల్,మధిర,ఎర్రుపాలెం మండలాల్లో అక్కడక్కడా కొంత వెనుకడుగులో ఉన్నా ప్రతిమండలంలో ఆధిక్యత భారీ మెజారిటీ దిశగా అడుగులు వేసిందని చెప్పవచ్చు. అధికార బిఆర్ఎస్ పార్టీకి సంబంధించి నామినేషన్లనుండి ప్రచారపర్వ పూర్తయ్యేవరకు పోటాపోటీగా గెలుపుధీమాతో కొనసాగిన క్రమంలో అభ్యర్ధి లింగాలకమల్‌రాజ్‌కు అధిష్ఠానం ఆర్ధికంగా సహకరించలేదన్న అంశం శ్రేణుల్లో కొంత నిరుత్సాహాన్ని నింపింది. ఈప్రభావాన్ని సానుభూతితో సానుకూలంగా మార్చుకోవాలన్న వ్యూహానికి స్పందన నామమాత్రంగానే లభించిందని చెప్పవచ్చు. నియోజకవర్గంలో పట్టున్న సిపిఎం పార్టీ అభ్యర్ధి బరిలో ఉన్నప్పటికి ఆపార్టీతన బలాన్ని సద్వినియోగం చేసుకోలేకపోగా, వీరి ఓట్లు సగానికి పైగా బిఆర్ఎస్ ఖాతాలో పడినట్లు పోలింగ్‌సరళి వెళ్లడించింది. అలాగే ఈపార్టీ ప్రధానంగా ఆధారపడిన 'దళితబంధు' అస్త్రం' ఈపార్టీకి కలిసిరాలేదని చెప్పవచ్చు. మరోదిశలో ఉద్యోగ,ఉపాధ్యాయులు,ఇతర ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగవర్గాలు ప్రభుత్వవ్యతిరేకతను వ్యక్తంచేస్తూ కాంగ్రెస్‌పార్టీకి మద్దతునివ్వడం గమనార్హం. పోస్టల్‌బ్యాలెట్‌లో కూడా కాంగ్రెస్ పార్టీకి స్వచ్ఛందంగా 80శాతం పోలుకావడం పరిస్థితిని వెల్లడిస్తుంది. అయితే గడిచిన 5ఏళ్లకాలంగా సెగ్మెంట్‌లో బలాన్ని పెంచుకున్న బిఆర్ఎస్‌పార్టీ తన ఓటుబ్యాంకును కొంత కోల్పోయినా బలమైన కాంగ్రెస్‌పార్టీ ప్రత్యర్ధి మల్లుభట్టివిక్రమార్కకు పోటీని ఇచ్చిందని చెప్పవచ్చు. మధిర నియోజకవర్గం ఏర్పడిన 2009 నుండి జరిగిన మూడు ఎన్నికల్లో, ప్రస్తుత ఎన్నికలో కూడా మల్లుభట్టివిక్రమార్క, లింగాలకమల్‌రాజ్‌ల మధ్యే ప్రధాన పోటీ నెలకొనడం, మూడుసార్లు భట్టి విజయం సాధించగా, ప్రస్తుతం ఆయన సిఎల్‌పి నాయకుడిగా కొనసాగుతున్నారు. లింగాల ప్రస్తుతం జిల్లాపరిషత్‌ఛైర్మన్‌గా ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసేదిశగా ఎగ్జిట్‌పోల్ సర్వేలు వస్తుండడంతో మధిర నియోజకవర్గంకు అత్యున్నత స్థానం సిఎం పదవి దక్కే అవకాశం ఉన్నదన్న అభిప్రాయాలు, ఊహాగానాలు వెల్లడవుతున్నాయి. కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గంలో 2.21,132 మంది ఓటర్లు ఉండగాపురుషులు 107111 మంది,మహిళలు1,14,206మంది ఇతరులు 09మంది ఉన్నారు. ప్రధానంగా పోలింగ్‌లో ఎక్కువశాతం యువత, మహిళలు తమ ఓటుహక్కును వినియోగించుకోవడంతో మధిర భవిష్యత్‌ను అభివృద్ధిని దృష్టితో ఓటింగ్ సరళి కొనసాగిందని ప్రాధమిక అంచనా. గత ఎన్నికలతో పోల్చితే 18వేల పైచిలుకు ఓటర్లు అధికంగా ఉండడం ఇందుకు అనుగునంగానే పోలింగ్‌ప్రక్రియ 92శాతం నమోదుకావడం ఉదాహరణగా చెప్పవచ్చు. సామాజికవర్గాల పరంగా కమ్మ,రెడ్డి,కాపు,ఆర్యవైశ్య,బిసి వర్గాల ఓట్లు, ఉద్యోగ,ఉపాధ్యాయసంఘాల ఓట్లు కూడా క్రాస్‌ఓటింగ్‌లో ప్రముఖంగా నిలిచాయని, పోలైన ఓట్ల సరళినేపధ్యంలో ఓటుబ్యాంకు పరంగా కాంగ్రెస్‌కి ఫలితం సానుకూలంగా భారీమెజారిటీని ఇచ్చేదిగా ఉందని చెప్పవచ్చు.

## పీఎల్‌జీఏ 23వ వార్షికోత్సవాలను విప్లవోత్సాహంతో జరపండి

**-సీపీఐ(మావోయిస్టు) కార్యదర్శి ఆజాద్**

చర్ల, ప్రభాతవార్త : ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పీఎల్‌జీఏ) 23వ వార్షికోత్సవాలను 2023 డిశంబర్ 02 నుండి 08 వరకు విప్లవోత్సాహంతో జరపండి, వర్గ పోరాటంలో గెరిల్లా యుద్ధంలో భాగస్వాములు కండి, శత్రువు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతుక సూరజ్‌కుండ్ వ్యూహాత్మక దాడిని ఓడించండి అంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ గురువారం పత్రికలకు లేఖను విడుదల చేశారు. డిశంబర్ 02 అనగానే ప్రజల రాజ్యాధికారం కోసం విప్లవ ప్రజలు చేత నిర్మితమైన ప్రజా యుద్ధం ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పీఎల్‌జీఏ) ఆవిర్భావ దినం అని, ఈ వార్షికోత్సవాన్ని సంబురాలను డిశంబర్ 02 నుండి 08 వరకు అటవీ, మైదాన, పట్టణ ప్రాంతాలలో విప్లవ ఉత్సాహంతో ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. నేటికి సాగుతున్న సామ్రాజ్యవాద దళారీ, నిరంకుశ పెట్టుబడిదారుల భూస్వామ్య, వ్యతిరేక పోరాటాలను తొలి తరం నుండి నేటి విప్లవకారుల వరకు కేంద్ర కమిటీ పోలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ కటకం సుదర్శన్, కా.అనిల్ (డీవీ జీఎం), కా.రాజేష్(ఏజీఎం), కా.అశోక్ (పీఎం), మాచర్ల లక్ష్మి (పీఎం), మాచర్ల పోచన్న(పీఎం), రాజన్న (పీఎం) వీరి త్యాగాలు వర్గ పోరాటానికి సజీవ సంతకం అని, వారి ఆదర్శాలను ఉనికి పుచ్చుకుని, వారి త్యాగాల వారసత్వాన్ని కొనసాగించాలని డివిజన్ విప్లవ ప్రజలకు మావోయిస్టు డివిజన్ కమిటీ పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు.



## నియోజకవర్గ రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

కొత్తగూడెం, నవంబర్ 30 - ప్రభాతవార్త: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల గురువారం స్థానిక రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ, పీజీ కాలేజీలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ రిసెప్షన్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఓటింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోలింగ్ సామాగ్రిని తీసుకోవడంలో పాటించాల్సిన జాగ్రత్తలపై రిటర్నింగ్ అధికారికి పలు సూచనలు చేశారు. మెటీరియల్ స్వీకరణలో తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా మెటీరియల్ తీసుకోవాలని సూచించారు.

## స్ట్రాంగ్‌రూమ్‌కు చేరిన ఈవీఎంలు - పరిశీలించిన కలెక్టర్

కొత్తగూడెం, నవంబర్ 30 - ప్రభాతవార్త: పోలింగ్ ప్రక్రియ ముగింపు తర్వాత ఆయా నియోజకవర్గాల రిసెప్షన్ కేంద్రాల నుంచి పోలింగ్ మెటీరియల్‌ను అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలింపు ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గురువారం రాత్రి అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీకి ఐదు నియోజకవర్గాల నుంచి ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్‌లో అత్యంత భద్రత మధ్య భద్రపరచనున్నట్లు చెప్పారు. సీసీ టీవీలు ఏర్పాటు ద్వారా పర్యవేక్షణ చేయనున్నట్లు చెప్పారు. స్ట్రాంగ్ రూమ్ వదనద మూడంచెల పటిష్ట భద్రత ఉంటుందని, అపరిచిత వ్యక్తులను పరిసరాల్లో అనుమతించరని అన్నారు. డిసెంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని చెప్పారు. లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు.

## భద్రాచలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**-నియోజకవర్గ వ్యాప్తంగా 67.03 శాతం పోలింగ్ నమోదు**
**-పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన ఏఎస్పీ పారితోష్ పంకజ్**
**-పోలింగ్ సర్వేను పరిశీలించిన పలు పార్టీల అభ్యర్ధులు**

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలంలో గురువారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. భద్రాచలం వ్యాప్తంగా 41 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు, పోలీసులు అన్ని చర్యలు చేపట్టడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును అధికారులు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఎవరూ గుమి కూడకుండా చర్యలు చేపట్టారు. దీంతో మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. అత్యవసర వైద్య సేవల నిమిత్తం అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాత్కాలిక వైద్యశిబిరాలు నిర్వహించారు. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలైంది. పలు పోలింగ్ స్టేషన్‌లలో ఈవీఎం మొరాయించడంతో వెంటనే అధికారులు స్పందించి నిమిషాల వ్యవధిలోనే మరొక ఈవీఎంను అమర్చి పోలింగ్‌ను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పొదెం వీరయ్య, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి డా.తెల్లం వెంకట్రావు, బీజేపీ అభ్యర్ధి కుంజా ధర్మారావులు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అదేవిధంగా వారి కుటుంబసభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ ముగిసిన తరువాత భారీ భద్రత నడుమ ఈవీఎంలను అధికారులు స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా సాయంత్రం 5 గంటల వరకు 67.03 శాతం పోలింగ్ నమోదు అయ్యినట్లు అధికారులు వెల్లడించారు. ఏజెన్సీలోని పలు ఆదివాసీ గ్రామాల్లో ఆదివాసీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తగా ఓటరు నమోదు చేసుకున్న యువతీ యువకులు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు నడుమ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. బందోబస్తు ఏర్పాట్లను ఏఎస్పీ పారితోష్ పంకజ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.